

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి




## కల్వకుంట్ల కుటుంబం మొత్తం..

# పాలమూరు ద్రోహులే

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** మహబూబ్‌నగర్‌లో సోమవారం జరిగిన కేటీఆర్ మీటింగ్ అభివృద్ధిపై చర్చించేందుకు కాదు, పాలమూరు ప్రజల జ్ఞాపకశక్తిని తక్కువ చేసి మాట్లాడేందుకు, వారి సహనాన్ని పరీక్షించేందుకు జరిగిన సభగా మారిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలిసి కొన్ని, తెలియక కొన్ని, రాసిచ్చినవి కొన్ని కేటీఆర్ మాట్లాడి వెళ్లడమే కాదు, ప్రజలను మళ్లీ మభ్యపెట్టే ప్రయత్నం బహిరంగంగానే జరిగిందని ఆయన ఆరోపించారు. మహబూబ్‌నగర్ ప్రజలు కేసీఆర్, కేటీఆర్‌లను మాత్రమే కాదు, మొత్తం కల్వకుంట్ల కుటుంబాన్ని పాలమూరు ద్రోహులుగానే చూస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. మీ పదేళ్ల పాలన పై విసుగు చెంది ప్రజలు ప్రజా ప్రభుత్వానికి పట్టంకట్టారని అన్నారు. మహబూబ్‌నగర్ అంటే ఓటు బ్యాంక్ మాత్రమే, అవసరంతీరిన తర్వాత విస్మరించాల్సిన ప్రాంతం అన్న భావనతోనే బిఆర్ఎస్ నాయకులు పాలన చేశారని తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రాంతం వలసలకు చిరునామాగా మారిందని, పేదరికం, నిరుద్యోగం, విద్యలో వెనుకబాటుతనం ఈ ప్రాంతాన్ని పట్టిపీడించాయని "పాలమూరు" పేరును పదే పదే వందలసార్లు నోట్లో నానబెట్టి, చివరకు ఆ పేరునే ముంచేశారని మండిపడ్డారు. ఇది నిర్లక్ష్యం కాదు, అనుకోని తప్పు కాదు - పూర్తిగా తెలిసే చేసిన తీరని ద్రోహమని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌లో 2009లో టీఆర్ఎస్ పార్టీకి 10 శాతం కూడా ఓటింగ్ లేని పరిస్థితిలో తెలంగాణ ఉద్యమం నిలబడాలనే ఏకైక ఉద్దేశంతో కేసీఆర్‌ను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా గెలిపించామని గుర్తు చేశారు. కానీ అదే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహబూబ్‌నగర్‌ను పూర్తిగా పక్కన పెట్టి, నిధులు ఇవ్వకుండా, అభివృద్ధి అంచులకు కూడా రానివ్వకుండా రాజకీయంగా శిక్షించారని ఆరోపించారు.

- రాజకీయబిక్ష పెట్టినమహబూబ్‌నగర్‌ను

2లో

## 100 ఎకరాలలో..

# చేపల ఉత్పత్తి కేంద్రం

- రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి
- కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** జూరాల ప్రాజెక్టు దగ్గర చేపల కొరకు వ్యాపార దుకాణాల సముదాయాన్ని మంజూరు చేసినట్లు, అదేవిధంగా 100 ఎకరాలలో చేపల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక ,మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం అమరచింత పట్టణంలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సంవత్సరానికి ఒకసారి పంపిణీ చేసేవారని, ప్రస్తుతం రెండేళ్లలో ఎనిమిదో సారి ప్రస్తుతం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు .పేదవారు పెళ్లిళ్లు చేయాలంటే ఇబ్బంది పరిస్థితులలో చుట్టుపక్కల వారితో, తెలిసిన వారితో అప్పులు తెచ్చి పెళ్లి చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఎవరైనా అప్పు తెచ్చుకుంటే తిరిగి ఇవ్వకపోతే మరల డబ్బులు పుట్టవని, అందుకు ప్రభుత్వం త్వరగా దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు పంపిణీ ఇచ్చేందుకు కృషి చేస్తుందని అన్నారు. నియోజక వర్గాలలో అందరికంటే ఎక్కువ చెక్కులు పంపిణీ చేసిన నియోజక వర్గం మక్తల్ నియోజక వర్గం అని అన్నారు. అమరచింత 15 కోట్లతో



మిగతా 2లో

## రైతుల పేరిట గన్ని బ్యాగుల

# భారీ కుంభకోణం



- 4 సం॥రాల నుండి మ్యానివల్‌గా రికార్డులు
- సివిల్ సప్లైయిలో జోరుగా చర్చలు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, సూర్యన్యూస్:** రైతులు పండించిన పంట ఉత్పత్తులకు అవసరమైయ్యే గన్ని బ్యాగులు (గోనె సంచులు) కేంద్రం పంపిస్తుంది. వీటిని సివిల్ సప్లైయి శాఖ ద్వారా రైతులకు అందిస్తున్నారు. అయితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా రైతుల పేరిట గన్ని బ్యాగుల భారీ కుంభకోణం జరిగినట్లు తెలుస్తుంది. రైతు సహకార సంఘాలు, ధాన్యం కొనుకోలు కేంద్రాల ద్వారా రైతులకు గన్ని బ్యాగులను అందించాలి. అయితే సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది కలిసి రూ. 50లకు

మిగతా 2లో

# జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

- సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ
- గ్రామీణ శోభతో సంక్రాంతి పండుగ
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ సంస్కృతి-సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పండుగ సమయానికి తమ స్వగ్రామాలు, ఇళ్లకు చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయాన్నే వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు, అక్కడి సందడి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. ధాన్యం ఇళ్లకు చేరే ఈ సమయంలో రైతులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారు సిరిసంపదలతో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా భోగి మంటలు, రంగురంగుల ముగ్గులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల పాటలు, గాలిపటాల సందడి పండుగ శోభను మరింత పెంచుతాయని అన్నారు. ఇళ్లల్లో పిండివంటలు, పశువుల అలంకరణలతో సంక్రాంతి పండుగ ఒక ప్రత్యేక వాతావరణాన్ని సంతరించుకుంటుందని తెలిపారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రజలంతా పండుగను ప్రశాంతమైన, సురక్షిత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
14 జనవరి 2026

## భారీ కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి చొప్పున గన్ని బ్యాగులను బినామి రైతుల పేరుట దారిమళ్ళిస్తు బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు ఆరోపనలు ఉన్నాయి. కంప్యూటరైజ్‌డుకు బదులుగా మాన్వల్ రికార్డులు తయారు చేసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్టాక్ పాయింట్ అధికారులు సిబ్బంది కొనుగోలు కేంద్రాల సిబ్బంది ఇష్టారాజ్యంగా గన్ని బ్యాగులను అమ్ముకుంటుంన్నారు అని తెలుస్తుంది. ఈ వ్యవహారంలో కోట్ల రూపాయాల కుంభకోణం జరిగి ఉండవచ్చు అనే అనుమానాలు వ్యక్త అవుతున్నాయి. సహకార సంఘాలు కొనుగోలు కేంద్రాల వద్ద పనిచేస్తున్న వ్యక్తులు ఔట్‌సోర్సింగ్ పద్దతిన పనిచేస్తున్న కారణంగా గత నాల్గు ఏండ్లనుండి గన్ని బ్యాగుల అక్రమ దంద కొనసాగుతున్నట్లు సమాచారం. ఏలాంటి లెక్క పత్రాలు లేకపోవడం వల్ల గన్ని బ్యాగులదందజరుగుతున్నట్లు ప్రచారంజరుగుతుంది. ఈ వ్యవహారం బయటికి పొక్కడం వల్ల సివిల్ సప్లెయి, స్టాప్ పాయింట్, సింగిల్ విండో సొసైటీల అధికార సిబ్బందిలో జోరుగా చర్చ జరుగుతుందని విశ్వసనీయంగా తెలిసింది.

## మున్సిపల్ పోలింగ్ స్టేషన్‌ల జాబితా విడుదల

**మక్తల్ సూర్య న్యూస్ :** మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా 2026కు సంభందించిన వార్డు వారీగా పోలింగ్ స్టేషన్‌ల జాబితాను మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీరాములు అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు గాను 38 పోలింగ్ స్టేషన్‌ల జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్జఖాన్‌పేటలో డ్రైనేజి అస్తవ్యస్తం

**- రోడ్డుపై పారుతున్న మురికి నీరు - అవస్తలు పడుతున్న గ్రామస్తులు**





**మహబూబ్‌నగర్, సూర్య న్యూస్ :** కోస్గి మండలం సర్జఖాన్‌పేట గ్రామంలో గత కొంత కాలంగా డ్రైనేజీ సరిగ్గా లేకపోవడం వల్ల రోడ్డుపై మురికి నీరు ప్రవహిస్తుంది. దీంతో గ్రామస్తు, కాలనీ వాసులు అవస్తలు పడుతున్నారు. గ్రామంలోని పోతిరెడ్డిపల్లికి వెళ్ళే దారిలో మురికి నీరు నిలిచి ఉండడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చుట్టు ప్రక్కల ఉన్న కాలని వాసులు కూడా ఇక్కటు పడుతున్నారు. గ్రామ పంచాయితి సర్పంచ్ గాని, కార్యదర్శి గాని పట్టించుకోకపోవడం వల్ల ఈ సమస్య జటిలంగా మారింది అని పలువురు విమర్శిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని ఈ సర్జఖాన్ పేట దుస్థితిని చూసి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారలు చర్యలు తీసుకోంటారో లేదో వేచి చూడాల్సిందే.

## తెలంగాణ వాల్మీకి మహర్షి వారియర్స్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** ఉంద్యాల గ్రామంలో తెలంగాణ వాల్మీకి మహర్షి వారియర్స్ సంఘం ముద్రించిన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను మంగళవారం అధ్యక్షులు. గుంటిపల్లి కథలయ్య ఉపా అధ్యక్షులు. గోవింద్ కోశాధికారి. నరసింహనాయుడు ప్రధాన కార్యదర్శి కావలి శివకుమార్ జాయింట్ సెక్రెటరీ రేగిచెట్టు అంజనేయులు కమిటీ సభ్యులు గంగులు కృష్ణయ్య తెలంగాణ వాల్మీకి మహర్షి వారియర్స్ సంఘం తరపునుంచి క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం ప్రతి వాల్మీకి గడపగడపలో వాల్మీకి మహర్షి క్యాలెండర్ ఆవిష్కరించడం అన్నది మా ముఖ్య లక్ష్యం ఎజెండా నెక్ట్స ఏంటంటే మాసంఘం లక్ష్యం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ ను సాధించుకోవడం మా సంఘం లక్ష్యం మన్నారు. తెలంగాణ వాల్మీకి మహర్షి వారియర్స్ సంగం నుండి పల్లె పల్లెలో క్యాలెండర్ ఆవిష్కరణ కూడా ఎంతో ఘనంగా అందజేయడం జరిగిందన్నారు. ఉంద్యాలలో తెలంగాణ వాల్మీకి సంఘం ఉప కార్యదర్శులు రేగిచెట్టు అంజనేయులు కుల బంధువులతో కలిసి క్యాలెండర్ అద్భుతంగా ఆవిష్కరించడం జరిగింది క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ వాల్మీకి మహర్షి వారియర్స్ ఉప కార్యదర్శి రేగిచెట్టు అంజనేయులు బోయ మహేందర్ బోయ మైకుల కృష్ణయ్య రేగిచెట్టు గోవర్ధన్ శ్రీపురం రమేష్ రేగి చెట్టు నాగేందర్ రేగి చెట్టు కథలన్న రేగి చెట్టు రామకృష్ణ గుడిసె మహేందర్ రాపురం గోవింద్ రేగిచెట్టు కుర్మన్న తుంగలి రాము తుంగలి రవి లింగం పెద్ద అంజి బొప్పల నాగేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూగర్ నిర్మాణం ఆపాలి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి వినతి
## - అంబేద్కర్ కళాభవన్ రక్షణ పోరాట కమిటీ



పాలమూరు సూర్య న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ ఆవరణలో ఉర్దూగర్ నిర్మాణం చేపట్టా రాదని, వెంటనే ఆపాలని అంబేద్కర్ కళాభవన్ రక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అంతకన్నా ముందే అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ కళాభవన్ రక్షణ పోరాట కమిటీని ఏర్పాటు చేశారు. పోరాట కమిటీ ఉమ్మడి జిల్లా చైర్మన్‌గా బోయపల్లి నర్సింహులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డిని కలిసి ఉర్దూగర్ నిర్మాణ పనులను వెంటనే ఆపాలని, ఎస్సీ ముస్లింల మధ్యన ఉద్రిక్తత లేకుండా చూడాలని, అంబేద్కర్



కళాభవన్ కాకుండా వేల ఎకరాలు ఉన్న వక్ఫ్ బోర్డ్ భూమిలో ఏర్పాటు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం చేయకపోతే ఎస్సీ,ఎస్టీ, బీసీ, ప్రజలను, వివిధ రాజకీయ పార్టీలను సమీకరించి భవిష్యత్ కార్యాచరణ చేపడుతామని తెలిపారు. వివిధ సంఘాల నాయకులు బాల్ రాజు,మంత్రి నర్సిమయ్య, కృష్ణయ్య,వాసు, రాందాస్, వెంకటస్వామి, యాదగిరి నాయక్, రాములు, ఖాదరయ్య, బాలకృష్ణ, శ్రీరాములు, కేశవులు, వెంకటస్వామి, డాక్టర్ నాగయ్య, కోడుపర్తి రాములు,తోకల హనుమయ్య, బిహెచ్ రమేష్, నర్సింహులు పాల్గొన్నారు.

## చేపల ఉత్పత్తి కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చేయడానికి పూనుకున్నట్లు ఆయన తెలిపారు .గతంలో ఎప్పుడూ ఇ టువంటి అభివృద్ధి పనులు కొనసాగలేదని గుర్తు చేశారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ ల కొరకు పేదలు ఎదురుచూసి, కళ్ళు కాయలు కాసినవి తప్ప నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని అన్నారు. ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వంలో ఐదు లక్షల రూపాయలతో నిర్మించే ఇల్లు 300 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో 3,500 ఇండ్లకు క 175 కోట్లతో ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందని అన్నారు. సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని కొందరు ప్రచారం చేస్తున్నారని ,దేశంలో 29 రాష్ట్రాల్లో 28 రాష్ట్రాల్లో దొడ్డు బియ్యం అమలు అవుతున్నది ,కేవలం మన తెలంగాణ మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నది ,అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. గతంలో 1800 రూపాయలకు క్వింటల్ వడ్లు కొనుగోలు చేసే, ప్రస్తుతం 2320 రూపాయల వరకు ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల ద్వారా, కొనుగోలు చేసి రైతులకు 500 బోనస్ కూడా ప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలిపారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దొడ్డు బియ్యం మందుకు అమ్ముకునే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరికి ఐదు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ దే అనీ అన్నారు. కొత్త రేషన్ కార్డులు దాదాపు 1300 ఇవ్వడం జరిగిందని, పేదవారికి 200 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తికి సంబంధించిన బిల్లులు ,విద్యుత్ శాఖకు ప్రభుత్వం తెలుస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రెండవ దశలో బేస్మెంటు వరకు ఇదివరకు కట్టుకున్న వారికి కూడా మంజూరు చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు .అమరచింత పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ,తొమ్మిది మందితో కూడిన అనుమతులు ఇవ్వడం జరిగిందని అయితే వాటిని తిరిగే పంపడం జరిగిందని, త్వరలోనే 23 మందితో నిర్వహణ కొనసాగే ఆసుపత్రి కొరకు మంజూరు వస్తుందని ఆయన తెలిపారు. దుంపాయి కుంటలో మొత్తం 17 ఎకరాలలో ఏడు ఎకరాలు నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం స్థలం తీసివేయగా ,మిగతా ఏడు ఎకరాలలో ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్, మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ మొదలగు వాటి నిర్మాణం కొరకు 16,50,000 రూపాయలు ప్రతిపాదనను పంపడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశం నాగరాజు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఆత్మకూరు సిఐ శివకుమార్, అమర చింత ఎస్సై స్వాతి, ఆత్మకూరు ఎస్సై జయన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ద్రోహులే

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి ఆమడదూరంలో ఉంచి, ఈరోజు మళ్లీ ఉపన్యాసాలు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. మహబూబ్‌నగర్ గురించి మాట్లాడే నైతిక అర్హత కేసీఆర్‌కు, కేటీఆర్‌కు లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జూరాల పై నుంచి వచ్చే నీటిని తన కాలు అడ్డం పెట్టి ఉమ్మడి మహబూబ్‌నగర్‌ను సస్యశ్యామలం చేస్తానని మాయ మాటలు చెప్పి, వాస్తవంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును శ్రీశైలానికి తరలించింది ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. కృష్ణా జలాలను జగన్ మోహన్ రెడ్డికి కట్టబెట్టిన అంశాన్ని అసెంబ్లీలో ప్రశ్నిస్తే, సమాధానం చెప్పేందుకు ఒక్కరైనా ముందుకు రాకపోవడం వాళ్ల పాలనకు తుది సర్టిఫికెట్ అని అన్నారు. జూరాల దగ్గర ఉన్న పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎందుకు శ్రీశైలానికి తీసుకుపోతున్నావని అడిగిన దాఖలాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. అదిఅంతర్ రాష్ట్ర ట్రిబ్యునల్ పరిధిలోకి పోతుంది, జలవివాదాలకు దారితీస్తుంది, పర్యావరణ అనుమతులు రావు అని చెప్పి ఒక్క రోజైనా కేసిఆర్ తో మాట్లాడినారా? ఉమ్మడి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఒక్కరైనా కేసీఆర్‌ను ప్రశ్నించారా అని ఎదురు ప్రశ్నించారు. ప్రశ్నించే దైర్యం లేక, పదవుల కోసం మౌనంగా ఉండిపోయారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నాడు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న తాను కేటీఆర్‌ను మహబూబ్‌నగర్‌కు తీసుకొచ్చి, ఇక్కడి ప్రజల సమస్యలు, బాధలు, వాస్తవ పరిస్థితులు కళ్లకు కట్టినట్లు వివరించినదీ తానేనని చెప్పారు. జూరాల నీటిని ఒడిసి పట్టుకునే చిత్తశుద్ధి అప్పుడే ఉండి ఉంటే, వర్షాకాలంలో వృథగా పోయే నీటితో ఉమ్మడి మహబూబ్‌నగర్ అంతా సస్యశ్యామలంగా మారేదని అన్నారు. కనీసం 70 టీఎంసీల నీరు రైతాంగానికి దక్కేదని, కానీ అప్పట్లో ఒక్క జిల్లా నాయకుడు కూడా కేసీఆర్‌ను ప్రశ్నించే ధైర్యం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళు ఎంపీగా ఉండి మహబూబ్‌నగర్‌కు ఐదు సార్లు కూడా రాని వారిని ప్రజలు లెక్కల్లో పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల, మెదక్, గజ్వేల్‌లను తమ సొంత జిల్లాల్లా చూసి, ఉమ్మడి మహబూబ్‌నగర్‌ను మాత్రం కావాలని మోసం చేశారని ఘాటుగా ఆరోపించారు.

● కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నారాయణపేట, మక్తల్, కొడంగల్ ఎత్తిపోతల పథకాలకు అనుమతులు మంజూరు చేసి రైతుల పట్ల ముఖ్యమంత్రి కి ఉన్న నిజమైన మమకారాన్ని చేతల ద్వారా చూపించామని అన్నారు. మాటలు కాదు -- పనులే మా సమాధానం అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వెల్లిన తర్వాత కేసీఆర్ రెండు సంవత్సరాల్లో అసెంబ్లీకి రెండుసార్లు మాత్రమే వచ్చారని,అప్పుడు కూడా 20 నిమిషాలు కూడా సభలో కూర్చోలేకపోయారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యంపై వాళ్లకు ఉన్న గౌరవం ఎంత ఉందో స్పష్టంగా చూపుతోందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా రూపురేఖలు ఇక తప్పకుండా మారబోతున్నాయని స్పష్టం చేస్తూ, పాలమూరు యూనివర్సిటీలో లా కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల తో పాటు, ట్రిపుల్ ఐటీవంటి కీలక విద్యాసంస్థలు ఇప్పటికే మహబూబ్‌నగర్ కు తీసుకువచ్చామని, ఇంకా మరిన్ని రాబోతున్నాయని తెలిపారు. గతంలో చేపల మార్కెట్, కూరగాయల మార్కెట్ పెట్టాలనుకున్న నగరం నడిబొడ్డున, ఇప్పుడు యువతకు ఉపాధి, భవిష్యత్తు ఇచ్చే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్ నగర్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీకి కేవలం 5571 ఓట్లు వచ్చాయంటే బిఆర్ఎస్ పార్టీ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 50 స్థానాలకు పైగా కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని, బీఆర్ఎస్ ఐదు స్థానాలకే పరిమితం కావడం తప్పదని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రెండు సంవత్సరాలలో రూ.2000 కోట్లతో మహబూబ్‌నగర్ అభివృద్ధి కి చేయూత ఇచ్చారని, మహబూబ్‌నగర్ ను తెలంగాణలోనే మోడల్ జిల్లాగా మార్చే డ్రీమ్ ప్రాజెక్ట్‌ను చేపడుతున్నారని, హైదరాబాద్, వరంగల్ తర్వాత అంతగొప్ప మహానగరంగా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహబూబ్‌నగర్ ప్రజలు ఇక మాటలు నమ్మరని, చేస్తున్న అభివృద్ధినే నమ్ముతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, సిజే బెనహార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యం వెలికి తీసేందుకే సీఎంకప్ ఎంపీడీవో చంద్రశేఖర్ ఘనంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ



**లింగాల, సూర్యన్యూస్:** గ్రామీణ క్రీడాకారుల్లో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కప్ దోహదపడుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్ స్టాండ్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అన్నారు. పట్టుదలతో శ్రమిస్తే పల్లె స్థాయి క్రీడాకారులు ప్రపంచ ఛాంపియన్లుగా ఎదగవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంఈఓ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ఈ సీఎం కప్ ఆటలు ఆడాలనుకున్న క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈనెల 17వ తేదీ నుండి ఆటల పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులను మాత్రమే ఈ ఆటల పోటీలకు అనుమతించడం జరుపుతుందని ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేష్, మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, ఎస్సై వెంకటేష్ గౌడ్, లింగాల సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, డిప్యూటీ సర్పంచ్ వీరస్వామి,వ్యాయమ ఉపాధ్యాయులు వసంత్ కుమార్ యాదవ్, వెంకటేశ్వర్లు, నరేందర్, పద్మ, అబ్దుల్లా స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత : కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండలం బెక్కెం గ్రామానికి చెందిన కావలి రామశిల గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ, దావకానలో వేల రూపాయలు ఖర్చుపెట్టి ఆర్థికంగా నష్టపోయాడు. అలా నష్టపోకుండా ఉండేందుకు జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు అభివృద్ధి చెందేందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి గడప గడపకు చేరే, విధంగా కృషి చేస్తుందని తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం ఎప్పుడు కూడా ప్రజల వెంటే ఉంటుంది. అనిబాధితకుటుంబ, సభ్యులు, తెలియజేశారు .ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూర్పుంటి కురుమూర్తి ,ఓమేష్,నాయుడు కాంగ్రెస్ పార్టీముఖ్య కార్యకర్తలు అందరూ పాల్గొని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గృహజ్యోతి అర్హత పత్రాలను అందచేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ధరూర్ గ్రామ సర్పంచ్ డి.ఆర్.విజయ్ కుమార్



**దరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలో భాగంగా గృహ జ్యోతి పథకానికి సంబంధించి అర్హులైన వారిని గుర్తించి వారికి అర్హత పత్రాలను గ్రామ సర్పంచ్ డి.ఆర్. విజయ్ కుమార్ అందజేశారు మండలకేంద్రంలోని బీసీకాలనీలో విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు అర్హత పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆరుగారింట్లో భాగంగా గృహజ్యోతి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేశారు, గృహజ్యోతి పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. విద్యుత్ బిల్లుల ద్వారా ఆదా ఆయిన డబ్బులను తమ పిల్లల చదువుల, ఆరోగ్యపరమైన ఖర్చులకోసం వినియోగించాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా గృహ జ్యోతి లబ్ధిదారులకు గ్రామస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ రవి ప్రకాష్, ఏఈ అనిల్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ ఈదన్న, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ఖాజా భీ, నాయకులు విక్రమ్ రెడ్డి, చిరు, ఈశ్వర్, నాగరాజు, సంజీవ్, లాజర్, వాహీద్, సీ రవి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**మాగనూర్ సూర్య న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ సతీష్ కుమార్ రెడ్డి,యుబీఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బస్వరాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని వడ్వాట్ లోని రైతు వేదిక భవనంలో మక్తల్ విలేజ్ లెవెల్ ఫైనాన్స్ లిటరసీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ మనం కష్టపడి సంపాదించిన వాటికి విలువ, గుర్తింపు ఆర్థిక అక్షరాస్యతతోనే సాధ్యమని పేర్కొన్నారు. భవిష్యత్ ప్రణాళికలను అది కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క ఖాతాదారులు ఈకేవైసీ నామిని పూర్తి వివరాలు ఎంట్రీ చేసుకోవాలన్నారు. నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాలు మోసాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సైబర్ క్రైమ్ గురైతే ఖాతదారులు వెంటనే 1930 కు సంప్రదించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలను ప్రజలకు వివరించారు. యువత, మహిళలు, రైతులు తక్కువ వడ్డీతో అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల కలిగి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, జీపాయి వంటి ప్రతి ఒక్కరూ కూడా ప్రమాద బీమా చేసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా బ్యాంకుల ద్వారా లభించే రుణాలను సద్వినియోగం చేసుకుని, రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్, ఆర్థిక అక్షరాస్యత సభ్యులు, కౌన్సిలర్ రవి కుమార్, శశిధర్, అనిత, బ్యాంకు ఖాతాదారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి రిజర్వాయర్ పేరుతో బిఆర్ఎస్ పార్టీ దొంగ దీక్షలు, దీక్ష ప్రజా ప్రయోజనం కోసం కాదు కేవలం రాజకీయ మనుగడ కోసమే : జమ్మి మల్లేష్





**రేవల్లి ( ఏదుల) సూర్య న్యూస్:** ఏదుల మండలం లోని చీర్కపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో గత కొన్ని రోజులుగా గొల్లపల్లి రిజర్వాయర్ పేరుతో జరుగుతున్న సమ్మెలు, దీక్షలు అన్ని దొంగ నాటకాలని, ఇవి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాకుండా, కేవలం బి ఆర్ ఎస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాల కోసమేనని, వారి ఉనికిని చాటుకోవడం కోసమే జరుగుతున్నాయని మంగళవారం రేవల్లి, ఏదుల మండలల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జమ్మి మల్లేష్ ఒకటి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలను లేవనెత్తారు.గొల్లపల్లి రిజర్వాయర్ పేరుతో జరుగుతున్న దీక్షా శిబిరాల్లో ఉదయం పూట కొంత మందితో కుర్చీలు నింపి,తరువాత ఎవరి పనులకు వేరు వెళ్తున్నారని మధ్యాహ్నం సమయంలో అక్కడ అన్నీ కుర్చీలు ఖాళీ ఉంటున్నాయన్నారు. తిరిగి సాయంత్రం ఫోటోల కోసం మాళ్లి కొందరు మాత్రమే ప్రత్యక్షమవ్వడం చూస్తుంటే వీరికి ప్రజలసమస్యల కంటే తమున్నామనే ప్రచారమే ముఖ్యమని అర్థమవుతోంది. వారు సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతూ, బలవంతంగా శిబిరాలకు పిలిపించి ఫోటోలకు ఫోజులివ్వాలని ఒత్తిడి చేయడం చాలా దుర్మార్గం అన్నారు.ప్రస్తుతం ఏ ప్రాజెక్టును సాకుగా చూపి విమర్శలు చేస్తున్నారో, ఆ ప్రాజెక్టు ప్లానింగ్ వేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న నిజాన్ని వారు దాస్తున్నారని మల్లేష్ మండిపడ్డారు. తాము చేసిన తప్పులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మేఘా రెడ్డి పై నెట్టడం హాస్యాస్పదమని అన్నారు. గతంలో ప్రజా భూములను దోచుకున్న చరిత్ర ఉన్న బిఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు గ్రామాల రక్షణ గురించి మాట్లాడటం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ వాటా కోసం, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సాగిస్తున్న ఈ దొంగ దీక్షలను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ప్రజా ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, రాజకీయ స్వార్థం కోసం ప్రజలను వాడుకునే వారిని గ్రామస్తులు నమ్మవద్దని జమ్మి మల్లేష్ విజ్ఞప్తి చేశారు. ఖాళీగా ఉన్న దీక్ష శిబిరం

## మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థుల దరఖాస్తులు



**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయడానికి భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేసేందుకు పార్టీ నాయకత్వానికి దరఖాస్తులు చేసుకుంటున్నారు.మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ప్రతాప్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు పాలెం ప్రశాంత్ కు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు దరఖాస్తులు చేసుకున్నారు. 15వ వార్డు నుండి మాజీ బీజేపీ పట్టణ అధ్యక్షుడు బీడీల శ్రీకాంత్,13 వ వార్డు నుండి బద్రీనాథ్,13 వార్డు కు బెజ్జు రమేష్,7 వ వార్డుకు కిరణ్ కుమార్,మంగలి భాస్కర్,5వ వార్డుకు కృష్ణ,4వ వార్డుకు శ్రీనివాస్,11వ వార్డుకు చెన్నయ్య,12వ వార్డుకు అమృత్ యాదవ్ తదితరులు పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోస్గి పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సీబీ వెంకటేష్, అంజయ్య, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రభుత్వం 'సంక్రాంతి' కానుక: శుభాకాంక్షల పత్రాల పంపిణీ



**ఐజ సూర్యన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'గృహజ్యోతి' పథకం లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం అయిజ పట్టణంలోని 17వ వార్డులో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, న్యాయవాది మాస్టర్ మధుకుమార్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి లబ్ధిదారులకు ప్రభుత్వ శుభాకాంక్షల పత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ తరపున తెలంగాణ ఆడపడుచులందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా పేదలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయిజ మండల విద్యుత్ శాఖ ఏడీఈ గోవింద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో లైన్ మెన్స్ సర్వోత్తమ్, విఠల్, విద్యుత్ సిబ్బంది వీరేష్, రఘువర్ధన్, రమేష్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో పారిశుద్ధ పనులు

### - సర్పంచ్ కర్నాటి యాదవ రెడ్డి



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం పారిశుద్ధ్యం పనులు చురుకుగా చేపట్టారు, సర్పంచి కర్నాటి యాదవ రెడ్డి ఆధ్వర్యంలో ఐమాక్స్ లైట్స్ వీధుల వెంట పెరిగిన కంప చెట్లు, చెత్త చెదారం తొలగించి ఎత్తిపోశారు, అదేవిధంగా గుంతలను మొరం మట్టితో పూడ్చి చదును చేశారు, నల్లాల పైపుల లీకేజ్ మరమ్మతులు తదితర పారిశుధ్యం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సర్పంచి పేర్కొన్నారు, ఉప సర్పంచి కిష్టమ్మ, వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, కడుకుంట్ల శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు చింత కృష్ణయ్య ఎ నిరంజన్ ఆవుల బాలస్వామి చినరాయుడు గన్నోజ్ మల్లా చారి సామ రామకృష్ణ శ్రీనివాసులు యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్



**లింగాల,సూర్య న్యూస్:** మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని రాయవరం గ్రామంలో అనారోగ్యంతో రుడావత్ బాలు మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ మృతుని ఇంటివద్దకు వెళ్లి రుడావత్ బాలు పార్థివదేహానికి పూలదండలు వేసి ఇవాళ్ళు అర్పించారు. బాధిత కుటుంబానికి పరామర్శిస్తూ మృతుని కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబాన్ని అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు అందించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.సర్పంచ్ వెంట మాజీ ఎంపిటిసి మోహన్ రెడ్డి,వార్డ్ సభ్యులు రాజు తదితరులు ఉన్నారు.

## వెన్నచేడ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**గండీడ్ మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏట నిర్వహించే వెన్నచేడ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 నీ మంగళవారం గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు స్నేహపూర్వకంగా మెలగాలని, క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, వెన్నచేడ్ గ్రామ ఉపసర్పంచ్ రవికాంత్ రెడ్డి, పుల్లారెడ్డి, రాంరెడ్డి, గుర్రాల చెన్నయ్య ,గడ్డమీది మల్కయ్య, ఈశ్వరయ్య, రమేష్, మక్బుద్ అలీ, ఆశన్న గౌడ్ ,వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు

## పెద్దమార్‌లో కొత్త విద్యుత్ లైట్స్ : సర్పంచ్



**సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండలయు పరిధిలోని పెద్ద మారూర్ గ్రామశీలో బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ కేతాపాగ జయమ్మ,లక్ష్మయ్య ప్రజల అవసరాలను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని గ్రామ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా గ్రామంలోని 12వ వార్డు ఎస్సీ కాలనీలో వీధి దీపాల ఏర్పాటు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్, ఎం. నరేష్ యాదవ్, వార్డు నెంబర్ అన్నలదాసి పురేందర్ తదితరులు హాజరై పనులను పర్యవేక్షించారు. కాలనీలో చీకటి సమస్య తొలగిపోయి ప్రజలకు భద్రత కలగాలని ఉద్దేశంతో వీధి లైట్ల ఏర్పాటు చేపట్టడం అభినందనీయం అని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గడ్డం నరహరి కే శివ కే సుధాకర్ లక్ష్మయ్య లైన్మెన్ ఎల్లయ్య శ్రీనివాసులు చిన్న బాలయ్య పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు ఉపకరణాల అందజేత

### - కోటి యాభై లక్షల విలువైన 986 ఉపకరణాలు అందజేసిన ఎంపీ డికే అరుణ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని మహబూబ్‌నగర్, వనపర్తి, జడ్చర్ల నియోజకవర్గలలో వెయ్యి మంది దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం సంస్థ అలింకో ద్వారా మంగళవారం మధ్యాహ్నం మహబూబ్‌నగర్ పట్టణంలోని స్టేట్‌హోమ్ ఆవరణలో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి డీకే అరుణ సభాధ్యక్షత వహించారు. కోటి యాభై లక్షల విలువైన 986 ఉపకరణాలు బ్యాటరీ ట్రై సైకిల్స్, సాధారణ ట్రై సైకిల్స్, హ్యాండ్ స్టిక్స్, హియర్ ప్యాడ్ లను వికలాంగులకు, దివ్యాంగులకు ఎంపీ డీకే అరుణ గారు పంపిణీ చేశారు.మహబూబ్ నగర్ ఎమ్మెల్యే, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నరసింహ రెడ్డి లైబ్రరీ చైర్మన్, కేంద్ర సంస్థ అలింకో డిజిఎం సంజయ్ సింగ్, రవి శంకర్ జూనియర్ మేనేజర్ అలింకో,జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, మహిళాశిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ అధికారులు, వెంకటయ్య, జరినా బేగం తదితరులు పాల్గొన్నారు. ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలింకో ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వం దివ్యాంగులకు ఉపకరణాల అందజేస్తుందన్నారు. వికలాంగుల సాధికారత కోసం అలింకో సంస్థ పని చేస్తుంది. వికలాంగులకు అవసరమైన పరికరాలు, ఉపకరణాల కోసం గత సంవత్సరం అక్టోబర్, డిసెంబర్ నెలలలో అలింకో సంస్థ దివ్యాంగులను స్క్రీనింగ్ చేసింది. కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి.. క్యాంపు ఏర్పాటు చేసి.. పరికరాల అందజేత కార్యక్రమం ఈరోజు నిర్వహించడం జరిగిందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర, మహబూబ్ నగర్, జడ్చర్ల నియోజకవర్గాల నుంచి వికలాంగుల ఉపకరణాలు అందించారు. పార్లమెంట్ పరిధిలోని మిగతా నియోజకవర్గాల్లోని దివ్యాంగులను స్క్రీనింగ్ చేసి ఉపకరణాలు కూడా త్వరలో అందజేయాలని అలింకో సంస్థడి జిఎంని ఎంపీ డీకే అరుణ కోరారు. కృత్రిమ పరిక రాల పంపిణీ ద్వారా దివ్యాంగులు కొంత మేర ఇబ్బందులు తగ్గుతాయి. జిల్లాలో 24వేల మంది దివ్యాంగులు ఉన్నారని అధికారులు గుర్తించారు. 986ఉపకరణాలను దివ్యాం గులకు పంపిణీ చేశారు. ఈ సారి ఉపకరణాలు అందుకోని వారికోసం మరోసారి ఉపకరణాలు పంపిణీ చేపడతామని ఎంపీ డీకే అరుణ హామీ ఇచ్చారు. ది వ్యాంగులకు పంపిణీ చేసిన ఉపకరణాలు ఎక్కువకాలం మన్నికంగా ఉండేలా జాగ్రత్తగా చూసుకోవాలని ఎంపీ డీకే అరుణ దివ్యాంగులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా దేశవ్యాప్తంగా వికలాంగులకు పరికరాలు అందుతున్నాయి అన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి. అన్ని వర్గాలు బాగుండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వికసిత భరత్ లక్ష్యంతో ముందుకు వెళ్తుంది. 2047 నాటికి ప్రపంచదేశాల్లో భారతదేశం నంబర్‌వన్‌గా ఉండాలని ప్రధాని నరేంద్రమోదీ పని చేస్తున్నారు. వికలాంగుల ప్రతి ఒక్కరిలో ఏదోఒక ప్రతిభ, మేధస్సు తప్పక కలిగిన వారు ఉంటారు. దివ్యాంగులకు చిరు వ్యాపారాలు చేసుకునేం దుకు కేంద్ర ప్రభుత్వం ఋణాలు అందిస్తూ.. అవకాశాలు కల్పిస్తుంది.కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తూ.. నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేంద్రం నిధులు ఉన్న అభివృద్ధి పనులను కూడా తామే చేస్తున్నామని చెప్పుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు ఆన్లైన్ లో తెలుసుకోవచ్చు. కార్యకరమంలో ఎంపీ డీకే అరుణ, ఎంఎల్ఎ శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,ముడా ఛైర్మెన్ లక్ష్మణ్, పాల్గొన్నారు. ఉపకరణాలు అందుకున్న దివ్యాంగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహిళల ముగ్గుల పోటీల నిర్వహణ

### - విజేతలకు స్వయంగా బహుమతులు అందించిన జిల్లా ఎస్పీ.సునిత రెడ్డి





**సూర్య, వనపర్తిప్రతినిధి:** ముగ్గులు మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనమని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం క్రీడా ప్రాంగణంలో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారతీయుల సంస్కృతి సాంప్రదాయంలో ముగ్గులది ప్రధానమైన పాత్రని ఆమె వివరించారు.ఎలాంటి సాధనాలు ఉపయోగించకుండా మన మహిళలు మునివేళ్లతో వేసే ముగ్గులను ప్రపంచంలోని స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తారని ఎస్పీ వివరించారు.అనాదిగా వస్తున్న ఈ కళను కాపాడుకోవడం, తరతరాలకు అందించడం మన బాధ్యతని తెలిపారు.అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు జిల్లా ఎస్పీ. సునీత రెడ్డి స్వయంగా బహుమతులు అందజేసి ఆత్మవిశ్వాసాన్ని పెంచే మాటలతో అభినందించారు.

**ముగ్గుల పోటీలలో విజేతలు..** పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ముగ్గుల పోటిల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి. శుష్మ, కవిత,2వ బహుమతి. అనిత, దీపిక,3 వ బహుమతి అరుణ, సోని, అనిత, హారికలకు జిల్లా ఎస్పీ.సునీత రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్, అదనపు ఎస్పీ. వీరా రెడ్డి, వనపర్తి డి ఎస్పీ. వెంకటేశ్వరావు, డిసిఆర్బి డిఎస్పి.బాలాజీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు. శ్రీనివాస్, అప్పలనాయుడు, మహిళ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు బాలల భవిష్యత్‌కు అడ్డంకులు



**దరూర్ సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో నందుమహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ్ ముక్త్‌భారత్ 100 రోజుల ప్రోగ్రామ్‌లో భాగంగా బాల్య వివాహాల నిర్మూల పైన సర్వీస్ ప్రొవైడర్స్ ( పురోహితులు, ఖాజీలు పాస్టర్స్, ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్, టెంట్హౌస్ మరియు ప్రింటింగ్ ప్రెస్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి గా జిల్లా బాలల సంరక్షణ అధికారి బి నరసింహ హాజరైన మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్ కు అడ్డంకులు అని తెలిపారు, కావున బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించ వద్దని అన్నారు, ముఖ్యంగా పెళ్ళిల ఏర్పాటులో ముందుగా తెలిసేదే మీకు అని, మీరు పెళ్లి ఏర్పాట్లు చేసేముందు పిల్లల వయస్సు ముందే ధ్రువీకరించుకోవాలని సూచించారు, లేని పక్షంలో అట్టి బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిగా శిక్షార్హులు అవ్వతారని హెచ్చరించారు, చైల్డ్ మ్యారేజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు మనమే కాలరాసినట్టు అవుతుందని తెలియజేయడం జరిగింది. పిల్లలందరూ కూడా బడిలో ఉండాలని పెద్దలందరికీ కూడా పనిలో ఉండాలని తెలియజేయడం జరిగింది, నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని అందరూ కూడా అమలు చేయాలని, మరియు పిల్లలందరూ ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు తెలియజేయడం జరిగింది, బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒక లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఇవి రెండు కూడా ఉంటాయని చెప్పడం జరిగింది. బాల్య వివాహానికి సహకరించిన వారి పైన కూడా ఫ్ఐఆర్ అవుతుందని తెలియజేయడం జరిగింది, పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న 100,1098 కు కాల్ చేసి చెప్పండి అని తెలియజేయడం జరిగింది. కార్యక్రమములో బాలల సంరక్షణ కౌన్సిలర్ (మండల ఇంచార్జ్) సురేష్, సూపర్వైజర్స్ డాక్టర్ వాహినీ, కీర్తి, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్, చైల్డ్ లైన్ జయన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కార బాటలో విద్యుత్ శాఖ అధికారులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధిసూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రం లోని సింగార్ బేస్,శ్రీనగర్ కాలనీ, శ్యాసన్‌పల్లిరోడ్డులో ప్రజల విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖామంత్రి భట్టి విక్రమార్క ఆదేశానుసారం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని ఇంటింటికి తిరిగి విద్యుత్ సరఫరా, ఓల్టేజి తదితర సమస్యలను ఆడిగితెలుసుకొన్నారు. అదేవిదంగా సరస్వతినగర్‌లో సుమారు 130 ఇళ్లుఉన్నా విద్యుత్ సదుపాయాలు లేక ఇబ్బందులను ఎదుకొంటున్నామని, కాలనీలోని అన్ని వీదులకు 45 విద్యుత్ స్తంభాలు అవసరమున్నాయని అధికారులకు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఏవైనా సమస్యలు తమదృష్టికి తీసుకువస్తే అక్కడికక్కడే పరిష్కరించే దిశలో ప్రజాబాట కార్యక్రమాని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్ ఈ నవీన్ కుమార్,డి ఈ నర్సింగ రావు, ఏ ఈ మహేష్ కుమార్ గౌడ్ లైన్ మెన్లు, జిల్లా విద్యుత్ కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షుడు పోలేమోని కృష్ణ కాలనీ వాసులు లక్ష్మీకాంత్ ,వెంకట్రామరెడ్డి, శివారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్




**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ రాఘువేందర్ చొరవతో తాగు నీటి సమస్య పరిష్కారమైంది. గ్రామంలోని వార్డ్1, వార్డ్9లలో ప్రజలు గత కొన్ని నెలలుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై స్పందించిన గ్రామసర్పంచ్ మంగళవారం తన సొంత నిధులతో త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగింది.సర్పంచ్ పనితీరు పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. డిప్యూటీ సర్పంచ్ బాలరాజు,మాజీ సర్పంచ్ యాదయ్య,శేఖర్,కృష్ణ,రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**వెల్దండ సూర్య న్యూస్ :** క్రీడలతో మానసిక ఉల్లాసం అని మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్. అన్నారు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ వన్ వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ యాదవ్. ఉప సర్పంచ్. శ్రీనివాసులు. సింగల్ విండ్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి. మాజీ ఉప సర్పంచ్ నిరంజన్. నాయకులు. జోగయ్య. శ్రీనివాస్ రెడ్డి. కృష్ణ ముదిరాజ్. రమేష్ ముదిగొండ. రమేష్. ఆర్గనైజర్లు. శేఖర్. రామకృష్ణ. శ్రీనివాస్ రెడ్డి. శ్రీను, వెంకటయ్య, శివ పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు నిర్వహించిన సర్పంచ్ రామచందర్ యాదవ్



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్తకోట మన గ్రోమోర్ కంపెనీ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీ శ్రీ హరి హర అయ్యప్ప స్వామి గుడి దగ్గర పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ వాకిటి బాలరాజు రాజశేఖర్ శర్మ మంద జములన్న కరుణాకర్ అశోక్ కావాలి ఆంజనేయులు మంద బాబు దీపిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి వాకిటి శ్రీహరి శ్రీకారం





**మక్తల్ సూర్య న్యూస్** మక్తల్ మున్సిపల్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రి వాకిటి శ్రీహరి శ్రీకారం చుట్టారు. ఉదయాన్నే వార్డులను సందర్శించిన మంత్రి నిర్మాణ దశలో ఉన్న పనులను పర్యవేక్షించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఉన్నకాలనీల్లో మంత్రి పర్యటించి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు వారికి తెలిపారు. పట్టణంలోని 1,11, 14వ వార్డులలో 2కోట్ల 50 లక్షల తో చేపట్టిన డ్రైనేజీ, మంచి నీటి పైప్ లైన్ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 26 ఏళ్ళ వయస్సులో మక్తల్ సర్పంచ్ గా ఎన్నికయ్యానని, ఎంపీటీసీగా, జడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా అయ్యానంటే అది మక్తల్ ప్రజల దయతోనే అన్నారు. పీఏసిలో మేంబర్‌గా గొప్ప అవకాశం రావడం, ఖమ్మం జిల్లాకి ఇంచార్జి మంత్రిగా ఉండడం కూడా నియోజకవర్గ ప్రజల చొరవతోనే అని తెలిపారు. మక్తల్ నియోజక వర్గాన్ని 15 మంది ఎమ్మెల్యేలు 72 సంవత్సరాలనుండి పాలించినా కూడా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక నేను మంత్రిని అయిన కొన్ని రోజుల వ్యవధిలోనే 1035 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గాల్లో మక్తల్ ఒకటని తెలిపారు. రాజకీయాలకతీతంగా అందరం కలిసి మక్తల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి సాగునీరు తీసుకురావడమే నా లక్ష్యం

**- మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి**

**- గెలిచిన సర్పంచులను, ఉపసర్పంచులను, వార్డ్ మెంబర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే**





**కోయిలకొండ సూర్య న్యూస్:** తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కోయిలకొండ మండలానికి సాగునీరు తీసుకువచ్చి సస్యశ్యామలం చేయడమే నా లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలో ఉన్న శేరి వెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు కోయిలకొండ మండలానికి ఎన్నో అభివృద్ధి పనులు మంజూరు చేయించి అభివృద్ధి పనులను పూర్తి చేశానని మాజీ ఎమ్మెల్యే గుర్తు చేశారు.అదేవిధంగా గెలిచిన సర్పంచులు ప్రజలకు అందులో బాటులో ఉండి నిరంతరం ప్రజలకు సేవ చేయాలని ఆయన సూచించారు.గ్రామాలలో బి ఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండి ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా మండలంలో 20 మంది భిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కోయిలకొండ మండలంలో జడ్పీటిసి ,ఎంపిటిసి స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు వింజమూర్ సర్పంచ్ కుమ్మరి రాములు, మల్లాపూర్ సర్పంచ్ శ్రీశైలం, లింగుపల్లి ఉప సర్పంచ్ ఆంజనేయులు వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు బీఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. గెలిచిన సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డ్ మెంబర్లకు మాజీ ఎమ్మెల్యే శాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో, టిఆర్ఎస్ పార్టీ నారాయణపేట సమన్వయకర్త ఎస్ రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి విజయ భాస్కర్ రెడ్డి, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోదీపురం రవి ,భీమ్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య యాదవ్, శ్రీధర్ రెడ్డి,సాయి రెడ్డి, లక్కీ లక్ష్మణ్ గౌడ్, శ్యాంసుందర్ జీ వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి కొయ్యల కాల్చకూడదని రైతులకు అవగాహన కల్పించిన ఏవో శిరీష

**- పాల్గొన్న సర్పంచ్ పల్లవి శేఖర్**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి శిరీష రైతుల భూములను పరిశీలించి వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. వరి కొయ్యలను కాల్చితే నేలపై పొరలోని సేంద్రియ పదార్థం కార్బన్‌డయాక్సైడ్‌గా మారి గాలిలో కలిసిపోవడం వల్ల నేల సారవంతత తగ్గడంతో పాటు వాతావరణ కాలుష్యం పెరుగుతుందని వివరించారు.పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నితే అవి సేంద్రియ పదార్థంగా మారి నేల సారవంతం అవుతాయని తెలిపారు. వరి కోతల అనంతరం మిగిలే వరిగడ్డిని కాల్చడం వల్ల భూమిలోని సూక్ష్మజీవులు నశించి, మనమే పోషకాలు వేసి పెంచిన గడ్డిని కాల్చినట్టవుతుందని అన్నారు. కొయ్యలను భూమిలోనే కలియ దున్నితే భూ భౌతిక స్థితి మెరుగుపడి సేంద్రీయ కార్బన్‌గా మారి సూక్ష్మజీవుల ఎదుగుదలకు తోడ్పడి నేలలో కార్బన్ శాతం పెరుగుతుందని సూచించారు.వరి కొయ్యలను దున్నేందుకు ప్యాడీ మల్చర్స్ అందుబాటులో ఉన్నాయని, వరిగడ్డి త్వరగా కుళ్లేందుకు ఎకరాకు 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వేయాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లవి శేఖర్, మండల వ్యవసాయ అధికారి శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్, గ్రామ పంచాయతీ సెక్రటరీ కృష్ణయ్య, రైతులు పెద్ద లక్ష్మయ్య, భగవంతు, ఘూా వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 18న షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి ఎంపికలు

**పాలమూరు సూర్యన్యూస్:** ఈనెల 18న వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని సెంటు మార్క్స్ హైస్కూల్ మైదానంలో షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు మహబూబ్నగర్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆత్యా పోగు ఆడమ్స్ పుష్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్ బాలబాలికల సీనియర్ మహిళా పురుషులకు రాష్ట్రస్థాయి ఎంపిక నిర్వహించి ప్రతిపత్ చాటిన వారిని సౌత్ జోన్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కల క్రీడాకారులు క్రీడా దుస్తులు ధరించి, 200 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా నుండి మూడు కేటగిరీలలో 9 మంది బాలికలు, 9 మంది బాలురు మాత్రమే ఈ నెల 17న సాయంత్రం నాలుగు గంటలకు తాండూరు పట్టణం సెయింట్ మార్క్స్ హైస్కూల్లో క్రీడల నిర్వహణ కార్యదర్శి ఎం.రాములకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు 9908717673 7702713139 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## వామ్మో దుర్వాసన: ముక్కు మూసుకోవాల్సిందే




**నర్వ సూర్య న్యూస్:** మండల కేంద్రము నుండి లంకాల గ్రామానికి వెళ్లే రహదారి పక్కల వ్యాపిస్తున్న దుర్వాసన ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. వివిధ గ్రామాల నుండి పాఠశాలకు వెళ్లి పిల్లలు, ఉద్యోగాలకు వెళ్లేవారు ముక్కుకు గుడ్డలు కట్టుకొని ప్రయాణించవలసిన పరిస్థితి నెలకొంది. నర్వ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ హాస్టల్ నుండి వెలువడుతున్న మురుగునీరు రోడ్డు పక్కనే ప్రవహించడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. హాస్టల్ పరిసర ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు బహిరంగంగా రోడ్డు పక్కల కు చేరుతోంది. ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, పొలాలకు వెళ్లి రైతులు, పాదాచారులు దుర్వాసన భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఈ సమస్య కారణంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు దుర్వాసన మరింత ఎక్కువగా ఉండటంతో పాటు, దోమలు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు కస్తూర్బా గాంధీ హాస్టల్ ప్రిన్సిపాల్ కు, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కనిపించలేదని ప్రజలు వాపోతున్నారు. వెంటనే స్పందించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని, సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. మండల అధికారులు తక్షణమే స్పందించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు.

## స్నేహభావంతో క్రీడలు ఆడుకోవాలి - సిఐ నాగార్జున గౌడ్



**మిడ్జిల్ సూర్య న్యూస్:** స్నేహభావంతో కలిసిమెలిసి క్రీడలు ఆడుకోవాలని జడ్చర్ల సిఐ నాగార్జున గౌడ్ అన్నారు. మండలంలోని బోయినపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఇటీవలే మరణించిన మామిడాల వంశీకర్ రెడ్డి, బోయ వెంకటేష్, పిట్టల సత్యనారాయణ జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను సిఐ నాగార్జున గౌడ్, ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారుడు కలిసి మెలిసి స్నేహభావంతో క్రీడలను ఆడుకోవాలని సూచించారు. మన తల్లి గర్భం నుంచి పుట్టినప్పటి నుండే మనకు అన్ని రావని క్రమంగా లేవడం, నడవడం, మాట్లాడడం వాటిగా ఎదుగుతామని ఓటమిపాలు అయినా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రయత్నిస్తే విజయాన్ని సాధించవచ్చు అన్నారు. క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని వాటిని సమానంగా తీసుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో ఘర్షణలకు, గొడవలకు పాల్పడకుండా సంతోషంగా ఆడుకోవాలన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై యువకులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్లనే అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయని ముఖ్యంగా మోటార్ బైకు ప్రమాదంలో ఎక్కువమంది యువకులే మరణిస్తున్నారు. దీనికి కారణం హెల్మెట్ ధరించకపోవడం, వలన తలకు గాయాలై చనిపోతున్నారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. విధిగా హెల్మెట్ ధరించి సీట్ బెల్ట్ పెట్టుకుని మద్యం తాగకుండా వాహనాలు నడిపి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ (మరికల్ సూర్య న్యూస్) :** మరికల్ మండలం ఇబ్రహీంపట్నం గ్రామంలో లక్ష్మీదేవి అమ్మ మరణించడం జరిగింది. సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆ కుటుంబానికి 5వేల రూపాయలు నగదు వితరణ ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో కూడా తన ఫౌండేషన్ ద్వారా మరింత ఆర్థిక సాయం కూడా చేయగలరని భరోసా తెలిపాడు. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ సర్పంచ్ గోప చెన్నయ్య. మరికల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లగొండి వీరన్న,పట్టణ అధ్యక్షుడు కంచరి హరీష్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తగప్పనిసరిగా ధరించాలి: డీఎస్పీ శ్రీనివాసులు



**లింగాల,సూర్య న్యూస్:** ద్విచక్ర వాహనదారులంతా హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని,అందరికి ఆదర్శంగా నిలవాలని డిఎస్పి శ్రీనివాసులు అన్నారు. హెల్మెట్ ధరించండి, ప్రాణాలను రక్షించుకొండి అనే నినాదంతో లింగాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా పోలీసులు, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు,యువకులు హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనాలపై మంగళవారం లింగాలలోని ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ఆవశ్యకతపై డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజలను అప్రమత్తం చేసేందుకు హెల్మెట్ ధరించాలని కోరుతూ అవగాహన కల్పిస్తున్నామని ప్రజలు సహకరించాలన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనానికి సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలను వారించవచ్చునని అన్నారు.చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగా రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడుతున్నారని వాపోయారు. రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలను నడిపే వారికి శాఖ పరంగా చర్యలతో పాటు జరిమానా విధించబడుతుందని అన్నారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వివరించారు.అతి వేగం ప్రమాదకరమని అన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే వారి లైసెన్సులు రద్దు చేయడంతో పాటు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ స్థానం బీసీలకే కేటాయించాలి : బీసీ సమాజ్ డిమాండ్




**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** త్వరలో జరుగనున్న మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని బీసీలకే కేటాయించాలని బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ,అన్ని పార్టీలు బీసీలకు అత్యధిక కార్పొరేషన్ స్థానాలు కేటాయించాలని, 60 డివిజన్లో అత్యధిక సీట్లను కేటాయిస్తే బీసీలు తమ సత్తా ఏంటో నిరూపించి మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంటామన్నారు. గడిచిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఎలాగైతే బీసీలు అత్యధిక స్థానాలు గెలిచి జనరల్ స్థానాలలో కూడా దాదాపు 60 శాతం పైబడి సర్పంచ్ స్థానాలను గెలవడం చూస్తే బీసీ భావజాలం ఈరోజు జిల్లా వ్యాప్తంగా బలంగా ఉందన్నదానికి ఒక నిదర్శనం అన్నారు. అదే బలంతో కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బీసీలు గెలిచి తమ సత్తా ఏంటో నిరూపిస్తామని శ్రీనివాస్ సాగర్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించి మోసం చేసిన ప్రభుత్వానికి ఏ విధంగా గుణపాఠం చెప్పామో రేపు కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా మెజారిటీ స్థానాలు బీసీలకు కేటాయించుకుంటే గట్టి బుద్ధి చెప్తామన్నారు.కుల సంఘ నాయకులు మాట్లాడుతూ ,అన్ని ప్రధాన పార్టీలు కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు బీసీలకు కేటాయించాలని మేయర్ అభ్యర్థిగా బీసీనే ప్రకటించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ గౌరవ సలహాదారులు శివార్చక విజయ కుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ సమాజ్ యువజన విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజు, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బుదిరి శేఖర్,నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## కష్టమర్ల ఆదరణతోనే సంస్థలకు ఉన్నత స్థానం: అదానీ సిమెంట్ సీఎస్ఓ బాలాజీ రావు



**ఐజ సూర్య న్యూస్:** కష్టమర్ల నమ్మకం, ఆదరణ ఉన్నప్పుడే వ్యాపార సంస్థలు అభివృద్ధి చెంది ఉన్నత స్థాయికి చేరుకుంటాయని అదానీ సిమెంట్ సీఎస్ఓ బాలాజీ రావు పేర్కొన్నారు. మంగళవారం అయిజ పట్టణంలోని అదానీ సిమెంట్ డీలర్ శ్రీనివాస ట్రేడర్స్ ఆధ్వర్యంలో సబ్ డీలర్లు, తాపీ మేస్త్రీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ సమయంలో తాపీ మేస్త్రీలు అప్రమత్తంగా ఉండాలని, నిర్మాణానికి నాణ్యమైన మెటీరియల్ మాత్రమే వాడాలని సూచించారు. నిర్మాణాలు దృఢంగా ఉండేందుకు కంపెనీ నిర్దేశించిన నిబంధనల ప్రకారం నిర్మాణ సామాగ్రిని వినియోగించాలన్నారు. తాపీ మేస్త్రీల రక్షణ కోసం తమ సంస్థ హెల్మెట్లు, డ్రెస్ కిట్లు అందజేస్తుందని తెలిపారు. అదానీ కంపెనీ జాతీయ స్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే 'ధనవర్ష' కాంటెస్ట్ లక్కీ డిప్‌లో అయిజ శ్రీనివాస ట్రేడర్స్ రూ. 15 లక్షల నగదు బహుమతిని గెలుచుకుందని బాలాజీ రావు వెల్లడించారు. అనంతరం డీలర్ శ్రీనివాస్ రెడ్డిని కంపెనీ ప్రతినిధులు అభినందించి ప్రైజ్ మనీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సబ్ డీలర్లకు మార్కెటింగ్ విధానంపై అవగాహన కల్పించడంతో పాటు, మేస్త్రీలకు రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ శ్రీనివాస్ రెడ్డి, రవి ప్రకాశ్ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు మధుకర్ బాబు, సీతారాం, నరేందర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేత తపస్ జిల్లా డైరీ ఆవిష్కరణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా శాఖ డైరీ ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఫణి కుమార్‌లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా డైరీలో పొందుపరిచిన అంశాలు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని తెలిపారు నూతన క్యాలెండర్లో విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తపస్ చేస్తున్న కృషిని చిత్రాలతో పొందుపరిచిన అంశాలను కలెక్టర్ కు జిల్లా శాఖ పక్షాన వివరించగా వారిని కలెక్టర్ అభినందించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రవీందర్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డిలు విద్యా వ్యవస్థ పటిష్టతకు ఇంకా మెరుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజ్, మక్తల్ మండల అధ్యక్షులు నర్సింలు, తపస్ నాయకులు కృష్ణారెడ్డిరాజ ఆంజనేయులు, ప్రవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## క్రీడల పోటీలు విజయవంతం చేయాలి : ఎంపీడీవో తరుణ్



**తెలకపల్లి సూర్యన్యూస్:** మండలకేంద్రంలో ఈనెల 17న నిర్వహించే సీఎం కప్పు క్రీడల పోటీలు జయప్రదం చేయాలని ఎంపీడీవో తరుణ్ కోరారు, తెలకపల్లి లో మంగళవారం ఉన్నత పాఠశాల నుంచి వీధుల వెంట ర్యాలీ నిర్వహించారు, ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు, ర్యాలీలో ఎస్సై నరేష్, ప్రధానోపాధ్యాయుడు శోభన్ బాబు, సర్పంచి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ శ్రీను, కాంగ్రెస్ నాయకులు యాదయ్య, పీడీలు శీనయ్య, బాలయ్య, గణేశ్వరి, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమాఖ్య భవనం కోసం తీర్మానం



**ధన్వాడ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సమావేశం ఏర్పాటు చేసుకోవడం కోసం 10 లక్షల యం జియం యంయన్ఆర్ ఇజిఎస్ నిధులతోయంనోనిపల్లి గ్రామంలో మహిళ సమాఖ్య భవనం కోసం గ్రామ సభలో తీర్మానం చేసి మండల సమాఖ్య అధికారి ఏపిఎమ్ వెంకటచారికి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ బోయ నాగేష్ ఉపసర్పంచ్ సిద్దప్ప,వార్డు మెంబర్ నర్సింహులు విఓఎ సచిన్, సి సి సుల్తాన, సుగుణ,అకౌంటెంట్ రాజు లు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం



**లింగాల, సూర్యన్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని ఎంతో ప్రశస్తి గల పురాతన శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మంగళవారం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వేదికను ఏర్పాటు చేసి గోదాదేవి రంగనాథ స్వామి ఉత్సవమూర్తుల నుంచి కళ్యాణాన్ని భక్తుల సమక్షంలో మంగళ వాయిద్యాల మధ్య వేద పండితులు రామాచార్యులు సుదర్శన చార్యులు నిర్వహించారు. మహిళలు సామూహికంగా కుంకుమార్చన నిర్వహించి ఒడి బియ్యాన్ని సమర్పించారు. నెల రోజులుగా ధనుర్మాస పూజలు నిర్వహించి గోదాదేవి కళ్యాణంతో ముగింపు పలికారు దాతల సహకారంతో సామూహిక భోజనాలు చేశారు. సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య దంపతులు ఆలయంలో దేవతామూర్తులనును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు: ధన్వాడ ఎస్సై రాజశేఖర్



**ధన్వాడ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ధన్వాడ మండల కేంద్రంలో చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు ధన్వాడ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ధన్వాడ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ పతంగులు (గాలిపటాలు) అమ్మే షాపులలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా చిన్నారులకు, వాహనదారులకు, పక్షులకు తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముందని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. చైనామాంజా విక్రయాలు, నిల్వలు, వినియోగం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వివిధ షాపుల యాజమానులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ హెచ్చరించారు. వ్యాపారులు ఎలాంటి నిషేధిత వస్తువులను విక్రయించకుండా సహకరించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని, ఎక్కడైనా చైనా మాంజ విక్రయిస్తే అట్టి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఎస్సై రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## బాధితునికి రూ.10 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి రేవల్లి మండలం తల్పునూర్ గ్రామానికి చెందిన మద్దుల సావిత్రి w/o శేఖర్ రెడ్డికి రూ. 10 లక్షల విలువగల ఎల్ఓసీని అందజేశారు.తన భార్య సావిత్రి అనారోగ్యంగా ఉందని మెరుగైన వైద్యం అందించే తమ ఆర్థిక స్తోమత సరిపోవడంలేదని భర్త చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ మాజీ ఎంపీటీసీ ఎక్కె వెంకటేష్ లు కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.అందుకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సావిత్రికి మెరుగైన చికిత్స అందించేందుకు ప్రభుత్వపరంగా మొదటి విడతగా రూ. 5 లక్షలు ఎల్ఓసీని రెండో విడతగా మరో రూ.5లక్షల ఎల్ఓసీని మొత్తం 10 లక్షలు మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ఓసీని హైదరాబాదులోని మాదాపూర్‌లో గలతన కార్యాలయంలో బాధితకుటుంబ సభ్యులకు అందజేశారు. ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉండి మెరుపైన వైద్యం చేయించుకోలేని తమ కుటుంబానికి 10లక్షల రూపాయల సహాయం అందించిన మీ గొప్ప మనసుకు తాయెప్పుడు రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

### రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదం నుంచి గట్టెక్కాలి జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ ఎస్పీ శంకర్



**సూర్య ఉండవల్లిన్యూస్:** రోడ్డుభద్రత నియమాలు పాటించి ప్రమాదాలనుంచి గట్టెక్కాలని జిల్లా అడిషనల్ ఎస్పీ శంకరన్నారు. మంగళవారం ఉండవెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారవత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రమాదాలు అజాగ్రత్త వల్ల జరుగుతాయని నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నుంచి కాపాడుకోవచ్చని వారు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా ఎలిమెంట్ ధరించాలని. మందు తాగి వాహనాలు నడపరాదని వారు సూచించారు. జాతీయరహదారిపై రోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు. వాటిని అరికట్టాలని వారు తెలిపారు. వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిబంధనలు పాటించి ప్రయాణించాలని వారు కోరారు. వాహనదారుడు ఎడమ వైపుకు వెళ్లాలని. రోడ్డు మీద ఉన్న నిబంధనలను గమనించి ప్రయాణించాలని వారు వాహనదారులకు సూచించారు. ఈ సందర్భంగా. డి.ఎస్.పి మొగులయ్య సీఐ రవిబాబు ఎస్సై శేఖరు పోలీస్ సిబ్బంది వాహనదారుల డ్రైవర్లు ఆటోడ్రైవర్లు. రైతులు ప్రయాణికులు పాల్గొన్నారు.

## రాంగ్ రూటు ప్రయాణం ప్రమాదకరం భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్



**అడ్డాకుల, సూర్య న్యూస్:** జాతీయ రహదారులపై రాంగ్‌రూట్లో ప్రయాణం చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను గౌరవించి రాంగ్ రూటులో ప్రయాణించవద్దని భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ కోరారు. మంగళవారం అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ టోల్ ప్లాజా దగ్గర 37వ జాతీయ రోడ్డు భద్రత మాసం సందర్భంగా 13వ రోజు రోడ్డు భద్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించరాదని, అతివేగంతో ప్రయాణించవద్దని, సెల్ ఫోన్ ఉపయోగించి వాహనాలు నడప రాదని వాహనదారులను కోరారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. కారు నడిపే వారికి సీటుబెల్ట్ ప్రాముఖ్యతను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అయిషా, సూపరిండెంట్ రమణ, జయశ్రీ, సేఫ్టీ ఇంచార్జ్ రఘునందన్ గౌడ్, షిఫ్ట్ ఇంచార్జి సురేందర్ రెడ్డి, రూట్ సిబ్బంది, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ఆశ వర్కర్లు, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆసంగి పంటకు నీటి విడుదల చేసిన ఇరిగేషన్ ఎఈ వినీత్



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ పెద్ద చెరువు కింద పెద్ద తూము యాసంగి పంట పొలాలకు 190 ఎకరాలకు దాదాపుగాను నీరు విడుదల చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వినీత్ మరియు భాస్కర్ జి పి ఓ ధన్వాడ గ్రామ రైతులు కందూరు శ్రీనివాస్ రెడ్డి ముసలి గారి నర్సింహులు వెంకటరెడ్డి పాల్గొనేది కొండప్ప సాకలి నరసింహులు మాజీ నెంబర్ బాలప్ప దేవర పరమేశి నా శుభాలప్ప బొడ్రాయి బుడ్డప్ప బట్ట నెత్తి మల్లప్ప మొదలగు వారందరూ పాల్గొన్నారు

### ప్రతి రైతుకు" విశిష్ట" ఆధార్ తరహాలో గుర్తింపు కార్డులు - మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్



**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను పొందాలంటే విశిష్ట ఆధార్ తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పొందాలంటే రైతులకు ఇకనుంచి కచ్చితంగా విశిష్ట గుర్తింపు కార్డు ఉండాలి 11 నెంబర్లతో ఐడి కార్డ్ ఉన్న రైతులకు కేంద్ర పథకాలు, సక్రమంగా అందుతాయి, అకాల వర్షాలు, పకృతివిపత్తులు సమయంలో నమోదు చేస్తే రైతు పంట సాగు చేసిన పూర్తి వివరాలు తెలుస్తాయి మరియు పీఎం కిసాన్, పంటల బీమా ఇతర కేంద్ర పథకాలు రైతులకు సకాలంలో అందుతాయి ప్రతి రైతు ఆధార్ మరియు ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబరు సంబంధిత, వ్యవసాయవిస్తరణ అధికారి, సంప్రదించలన్నారు. అదేవిధంగా మీసేవ కేంద్రాల్లో నమోదు చేయడం కూడా జరుగుతుందన్నారు.

### ఉచిత కరెంట్ పై అధికారుల కరపత్రాల ప్రచారం



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత కరెంట్ గృహజ్యోతి పతాకంపై విద్యుత్ అధికారులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీచేస్తూ ప్రచారం నిర్వహించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో కరపత్రాలు పంచుతూ 2 వందల యూనిట్ల వరకు ఇళ్లకు ఉచిత కరెంట్,రైతు సంక్షేమా నికి నాణ్యమై విద్యుత్తు సరఫరా చేస్తున్నామని తెలుపుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం అన్న అంచలంచల విశ్వాసంతో పని చేస్తున్న రైతు ప్రభుత్వం అని వివరిస్తున్నారు. రైతాంగం వ్యవసాయం రంగంలో అభివృద్ధి బలోపేతం చేసే ప్రజాహిత కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగించేందుకు కట్టుబడే ఉన్నామని విద్యుత్ అధికారులు స్థానిక ఏ ఈ మహేష్ గౌడ్ లైన్మెన్ నరహరిగౌడ్, లైన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆర్టిజెన్ ఎండి పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ నవనీత బి కే ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కొన్నూరు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ రసూల్ బి గుడూషా



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం కొన్నూరు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ రసూల్ బి గుడూషా కార్మికులను సన్మానించి దుస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రసూల్ బి గుడుషా మాట్లాడుతూ గ్రామానికి పారిశుద్ధ కార్మికులు చేసే సేవ వెలకట్టలేనిది పారిశు ద్ధ్య కార్మికులు బాగుంటేనే ఊరు బాగుంటుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఫ్రెండ్స్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నందిమల్ల శ్రీనివాసులు యువజన సంఘం సీనియర్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేట బల్దియా పై కమలం జెండా పక్కా

### 14 వరకే అభ్యర్థుల దరకాస్తులకు గడువు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట మున్సిపాలిటీ పై ఈ సారి బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ ధీమా వ్యక్తంచేశారు. మంగళవారం ఆయన పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులు వడ్డే దత్తు,నక్క సత్యనారాయణతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ నారాయణపేట పట్టణ మున్సిపాలిటీ ఎన్నికలకు గాను వార్డులలో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తామని ఇప్పటికి 84 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14వ తేదీ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని స్పష్టం చేశారు. పోటీ చేయు ఆశావాహులు రేపటి వరకు తమ తమ దరఖాస్తులు సమర్పించగలరని తెలిపారు. దాదాపు ప్రతి వార్డుకు 3-4 గురు పార్టీ నుండి పోటీ చేయుటకు ఆసక్తి చూపుతున్నారని పోటీ తీవ్రంగా ఉందన్నారు.ఎన్నికల్లో టికెట్ ఎవరికి వచ్చిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. నారాయణపేట మున్సిపల్ చైర్మన్ గా ఈసారి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి పట్టణ ప్రజలు ఆసక్తిగా ఉన్నారనీ అన్నారు. బిజెపి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోబోతుం దని ధీమా వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం, డి కే. అరుణమ్మ నాయకత్వంలో నారాయణపేట పట్టణాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని పట్టణ ప్రజలను కోరారు.

## పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలి

### మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్



**మక్తల్ సూర్య న్యూస్ :** పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సతీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి నేటి సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు భూపాల్ రెడ్డి, రమేష్ పాత్రికేయులు, రాజు, బాలరాజ్, ప్రదీప్ కుమార్, సూర్య దినపత్రిక రిపోర్టర్ గోవింద్,, లక్ష్మణ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి ఏఈఓ కే అంజనేయులు



**ధరూర్ సూర్య న్యూస్:** మండలపరిదిలోని పారుచర్ల గ్రామ ఏఈఓ ఆంజనేయులు పారు చర్ల గ్రామ సర్పంచ్ పి వెంకటేశ్వరమ్మ భర్త సురేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజల సమక్షంలో మాట్లాడుతూ పారుచర్ల క్లస్టర్లో ఉన్న గ్రామాల రైతులందరూ తప్పనిసరిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన భూదార్ కార్డు యొక్క రిజిస్ట్రేషన్ తప్పక చేసుకోవాలి. మీరు ఈ యొక్క ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఎడల పీఎం కిసాన్ లో వచ్చే సంవత్సరానికి 6000 రూపాయల సహాయాన్ని పొందలేరు. కాబట్టి ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా దగ్గరలోని మీసేవ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**మల్దకల్ సూర్య న్యూస్:** ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మల్దకల్ మండల వ్యవసాయాధికారి కె. రాజశేఖర్ సూచించారు. మండలం లోని ఉన్న రైతులకు అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా ఏవో రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి రైతుకు 11 నంబర్ల విశిష్ట సంఖ్యను కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటల్ చెయ్యాలని సంకల్పం తో కేంద్రం ముందుకు వెళ్తుంది. కావున కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు రైతులకు ఉపయోగపడాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి సూచించారు. ఇప్పటికే వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాలలో అవగాహన కల్పిస్తూ ఫార్మర్ రిజిస్ట్రీ చేస్తున్నారు కావున రైతులు మీసేవ కేంద్రాలలో గానీ , వ్యవసాయ విస్తరణ అధికారులతో ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి అని తెలిపారు.

# అరైవ్ అలైవ్ ఉద్యమంలా సాగాలి

### - 24 వరకు ఈ అవగాహన కార్యక్రమాలు - జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** దేశములోనే మెదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ము, డీజీపీ రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా అరైవ్ అలైవ్ అనే ఒక వినూతన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందనీ ఇది ఉద్యమంలా సాగాలని జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ అన్నారు.ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిదిలో ఘనంగా ప్రారంభమయ్యాయనీ జనవరి 13 నుండి 24 వరకు అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమాలలో మొదటి రోజులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో ని ఒక ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం డ్రైవర్లకు, ప్రజలకు తెలియ జేశారు. నారాయణపేట జిల్లా లో ఈ మహత్తర కార్యక్రమం ఈ ఆరైవ్ ఆలైవ్ అనే కార్యక్రమం కేవలం ఒక నినాదం కాకుండా అందరిలో రోడ్డు ప్రమాదాలు నివారించే ఒక ఉద్యమంలా ముందుకు సాగాలి అని అన్నారు. ప్రతి ఒక వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలనే వారి కుటుంబ సబ్యుల ఆశను తీర్చే కార్యక్రమం కావాలినీ రోడ్డు ప్రమాద సంఘటనలో బాధి తుల బాధలను, మరణం సంభవించిన వారి కుటుంబ సబ్యుల బాధలను, స్వయం గా తెలియచేశారు . అలాంటి పరిస్తితి మరొక కుటుంబ ములో జరగకుండా మన అందరమూ రహదారి భద్రత నియమ నిబంధనలను పాటించవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికాలు కావు, అవి మన నిర్లక్ష్యం, అతివేగం మరియు అజాగ్రత్త వల్ల జరుగుతాయి. మొబైల్ వాడకం, ఓవర్ స్పీడ్, మరియు రాంగ్ దిశలో డ్రైవింగ్ ఎట్టి పరిస్తితులలో చేయవద్దని ఎస్పీ గారు సూచించారు. అంతకు ముందు రోడ్ సేఫ్టీ పై రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులు, రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులతో స్వయంగా మాట్లాడించారు. వారి బాధ వర్ణనాతీతంగా ఉందని ఇలాంటి బాధలు ఎవరికి ఉండకూడదు అని అధికారులు తెలిపారు. అదేవిధంగా డాక్టర్లతో రోడ్డు ప్రమాదానికి గురైతే ఎలాంటి ఇబ్బందులు ఉంటాయి ట్రీట్మెంట్ తీసుకునే సమయంలో కోలుకోవడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది మరియు డబ్బులు ఖర్చు అవుతాయని వాళ్లతో అవగాహన కల్పించి ఇలాంటి బాధలు ఎవరికి ఉండరాదని, మీ కోసం మీ కుటుంభ సబ్యులు ఇంటివద్ద ఎదురుచూస్తున్నారు అన్న విషయం గుర్తించుకొని జాగ్రత్తగా ప్రయాణాలు కొనసాగించండి అనే సందేశాన్ని ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లాలోని ప్రతీ ఒక పోలీసు అధికారి విస్తృతంగా పాల్గొని అవగాహన కల్పించాలని ఇలా ఈ నెల 24 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి అని ఎస్పీ గారు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ బాధ్యతగా వాహనాలు నడపాలని కోరారు. ప్రజలకు, వాహనదారులకు డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని ప్రమాణం చేస్తూ అవగాహన ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య,డి టి ఓ మెగా గాంధీ, ఆర్తో డాక్టర్ ప్రసాద్ శెట్టి, ప్రభుత్వ మార్చురీ డాక్టర్ తవ్ సిఫ్, ఎక్లాస్పూర్, జాజాపూర్ సర్పంచ్ లు ఆర్ యి ఏ మెంబర్ పోషల్ రాజేష్, ప్రజలు పాల్గొన్నారు.

## అలంపూర్ నియోజకవర్గ మున్సిపాలిటీలకు భారీగా నిధుల కేటాయింపు

### - మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా అయిజలో సన్నాహక సమావేశం



**ఐజ సూర్య న్యూస్:** ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ కృషితో అలంపూర్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలకు 45 కోట్ల రూపాయల బడ్జెట్ మంజూరైందని కాంగ్రెస్ నాయకులు మాస్టర్ షేక్షావలి ఆచారి వెల్లడించారు. మంగళవారం అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో రాబోయే మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గడచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అయిజ మున్సిపాలిటీ అభివృద్ధిలో తీవ్రంగా వెనుకబడిందని విమర్శించారు. అభివృద్ధిని విస్మరించి స్వంత లాభాలకే ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. నేడు సంపత్ కుమార్ చొరవతో నియోజకవర్గ మున్సిపాలిటీలకు 45 కోట్లు రాగా, అందులో ఒక్క అయిజ మున్సిపాలిటీకే 15 కోట్ల రూపాయలు కేటాయించారని, అదనంగా మరో 5 కోట్లు కలిపి మొత్తం 20 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. గత పదేళ్ల నష్టాన్ని పూడ్చుకుని పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే రాబోవు ఎన్నికల్లో అయిజ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యు. దొడ్డప్ప, ఆర్. శ్రీధర్, ప్రకాష్ గౌడ్, జనార్దన్ రెడ్డి, రాముడు, మద్దిలేటి, మధు కుమార్ మాట్లాడుతూ గతంలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను గెలిపించి నష్టపోయామని, ఇకనైనా అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అచ్చర్ల కుమార్, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు, రాణమ్మ, రాజు నారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ, అధికార ప్రతినిధి మైనర్ బాబు, బసవరాజు, దేవేంద్ర, పాండురంగ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





**పాలమూరు సూర్య న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం, టిపిఎస్కె , సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహబూబ్ నగర్ పట్టణంలోని డివిటిపల్లి, పాత పాలమూరు, మోతీ నగర్లో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ. రాములు,ఐద్వ జిల్లా కార్యదర్శి పద్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ కురుమూర్తి, టీపీ ఎస్ కే జిల్లా కార్యదర్శి వీ. కురుమూర్తి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని, యువత మార్గాల్లో నడిచేందుకు క్రీడలు దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరూ కలిసిక మెలిసి సంక్రాంతి పండుగను జరుపుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆణిముత్యాల్లాంటి క్రీడాకారులు, మహిళా క్రీడాకారులు ఉన్నారని, ప్రభుత్వం వారిలోని క్రీడానైపుణ్యాన్ని వెలికి తీసి జిల్లా రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో రాణించేలా ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆయా కాలనీలో జరిగిన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చంద్రకాంత్, కడియాల మోహన్, రాజ్ కుమార్, బహుమతుల ప్రదాత బండారు శ్రీనివాస్ ,శ్రీదేవి, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్, కెవిపిఎస్ టౌన్ కార్యదర్శి ఆది విష్ణు ,మహిళా సంఘం నాయకురాలు కే విజయలక్ష్మి ,ఉమామహేశ్వరి ,విజయ, యాదమ్మ, రజిత మహిళలు, విద్యార్థులు బాలికలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉప్పునుంతలలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** గ్రామస్థాయి నుంచి నగరస్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సీఎం కప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 10.30 గంటలకు ఉప్పునుంతల మండల కేంద్రంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే సీఎం కప్ లక్ష్యమని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.టార్చ్ ర్యాలీతో గ్రామంలో క్రీడలపై ఉత్సాహం నెలకొనగా, సీఎం కప్ పోటీలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.ఈ టార్చ్ ర్యాలీలో ఎస్.ఐ. వెంకట్ రెడ్డి, ఎంఈఓ జి. చంద్రశేఖర్ ,సర్పంచ్ శ్రీనివాసులు, ఉపసర్పంచ్ శైలజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంత రెడ్డి, పీఈటీ లక్ష్మణ్, మండల యూత్ అధ్యక్షులు మేడమోని భాస్కర్, గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం ప్రజలకు వరం.



**కోయిలకొండ సూర్య న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గృహ జ్యోతి పథకాన్ని ప్రవేశం పెట్టడం వల్ల ప్రజలకు వరం లాంటిదని పెరికివీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలో ఉప సర్పంచ్ ఏదుకొండలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి 200 యూనిట్ ఉచిత గృహజ్యోతి పథకం ద్వారా వచ్చిన ప్రొసీడింగ్ల పత్రాలను గ్రామ ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహజ్యోతి పథకం వర్తిస్తుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవేందర్. వెంకటేష్ కురుమూర్తి .సంతోష్. ఆకాష్. తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి ప్రొసీడింగ్స్ అందజేత



**నవాబుపేట్ సూర్య న్యూస్:** గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పేదలకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది. మంగళవారం మండలంలోని పోమాల, యన్మనగండ్ల, కాకర్లపహాడ్, రేపులచౌడపూర్ గ్రామాలలో గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోమాల సర్పంచ్ కవిత నరేష్, కాకర్లపహాడ్ సర్పంచ్ బాలయ్య, ఆర్సిపూర్ సర్పంచ్ అఖిల బాలరాజ్, ఉప సర్పంచులు ఆంజనేయులు, అంబేద్కర్, శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ జమీరుద్దీన్, వార్డ్ సభ్యులు, నాయకులు రఘువీర్ శర్మ, మైనుద్దీన్ బక్క బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సింగంపేటలో క్రికెట్ పోటీలు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** అమరచింత మండలం సింగంపేట గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సింగంపేట ప్రిమ్ లీగ్ క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు. క్రీడా పోటీల ద్వారా గ్రామీణ యువతలో ఐక్యత, ఆరోగ్యం, క్రమశిక్షణ పెరుగుతాయని వారు అభిప్రాయపడ్డారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలోమి మన్యం, ఉపసర్పంచ్ నారాయణ, వార్డు సభ్యులు లక్ష్మీ శ్రీనివాసులు, రిపోర్టర్ విజయ్ ,రఘురాములు, క్రీడాకారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోట మున్సిపాలిటీలో ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల



**కొత్తకోట సూర్య న్యూస్ :** కొత్తకోట పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ నెం. 1362/రాజుజు-ఖాదీం/2026, తేది: 07-01-2026 ప్రకారం, కొత్తకోట పురపాలక సంఘం పరిధిలోని 15 వార్డులకు ప్రతి వార్డుకు రెండు చొప్పున మొత్తం 30 పోలింగ్ స్టేషన్లు కేటాయించబడినవి. ఈ మేరకు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాలను తేది: 13-01-2026 (మంగళవారం) నాడు ప్రచురించడం జరిగినట్లు పుర కమిషనర్ ఏ. సైదయ్య తెలిపారు. ఈ ముసాయిదా జాబితాలను ప్రజల సమాచారార్థం కొత్తకోట పురపాలక సంఘ కార్యాలయం, మీ-సేవా కార్యాలయం, కొత్తకోటలోని నోటీసు బోర్డులపై ఉంచినట్లు వెల్లడించారు. ప్రజలు, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆసక్తి గల వారు ఈ కార్యాలయంలో వివరాలు తెలుసుకోగలరని తెలియజేశారు.

## పండుగ వేళ ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
## ఆత్మకూరు ఎస్సై జయన్న



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** పండుగ వేల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఆత్మకూరు ఎస్సై జయన్న తెలిపారు. ఊరికి వెళ్లే సమయంలో విలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు నగదు పెట్టకండి, వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్నచోట దాచుకోవడం ఉత్తమం అని తెలిపారు. ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి ,బయట గొల్లెం పెట్టకండి. బయటకు లోపల నుండి తాళం వేయండి, ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచండి, పేపర్ బాయ్ మరియు పాలు వేసేవారు వాళ్లకు రా వద్దని చెప్పండి, ఇంట్లో ఇనుప బీరువాలో ఎట్టి పరిస్థితుల్లో నగదు మరియు బంగారు ఆభరణాలు దాచకండి, మీరు ఊరికి వెళ్లేటప్పుడు మీకు నమ్మకమైన వారికి స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వండి ,బయటకు వెళ్లేటప్పుడు వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్తగా ఉంచుకోవాలి ,మీ ఇంట్లో మరియు మీ కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి ,ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు తాళం కనిపించకుండా డోర్ కర్టర్ వేసి వెళ్లండి మీకు ఎవరి మీద అయినా అనుమానం వస్తే 100 కు టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయండి అని తెలిపారు.

# బురద జల్లే రాజకీయాలు మానుకోవాలి
## నీటి ఎద్దడి లేదు బుద్ధారం కాంగ్రెస్ నాయకులు



**గోపాలపేట సూర్య :** బురద జల్లే రాజకీయాలు మానుకోవాలని బుద్దారం గ్రామంలో మంచినీటి ఎద్దడి ఎక్కడ లేదని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు మంగళవారం మాట్లాడుతూ గ్రామంలో మంచి నీటిసమస్య లేదని అబద్ద ప్రచారం మాత్రమే చేశారని వేసవికాలంలో మంచినీటి సమస్య వచ్చినప్పుడు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మూడు కొత్త బోర్లు 6 కొత్త మోటర్లు ఏర్పాటు చేసి మంచి నీటి సమస్యను పరిష్కరించారు ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఎలాంటి సమస్య లేదని నాయకులు వివరించారు గ్రామంలో వీధిలైట్లు ఉన్నాయని గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మెగా రెడ్డి సిసి రోడ్లు డ్రైనేజీలు మంజూరు చేయించారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చంద్రయ్య పెంటారావు ఏల్లగాడు వీరపాగ రవి నరేందర్ గౌడ్ నాగరాజు చాంద్ పాషా తిరుపతయ్య జాంప్ల రవి తదితరులు ఉన్నారు

# రోడ్డు సేఫ్టీ అవగాహన



**గోపాలపేట సూర్య :** రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా గోపాలపేట మండలంలో రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమాన్ని ఎస్సై జగన్మోహన్ నిర్వహించారు ఈ సందర్భంగా గోపాల్పేట తాడిపర్తి బుద్దారం పోలికపాడు ఏదుట్ల ఏదుల గ్రామాల్లో ట్రాఫిక్ మీద అవగాహన కల్పించారు ట్రాఫిక్ నియమాలు పాటించిన వారిని ఎస్సై శాలువతో సన్మానించారు.

# బుద్ధారంలో ముగ్గుల పోటీలు



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు దాదాపు 20 మంది మహిళలు పాల్గొన్నారు మొదటి బహుమతి మంజుల రెండవ బహుమతి జ్యోతి మూడో బహుమతి ఇందిర గెలుచుకున్నారు న్యాయ నిర్ణయతలుగా రాజేశ్వరి జానకిరామ్ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి శేఖర్ గౌడ్ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బనద యల్లమ్మ దేవాలయ రహదారి పనులు ప్రారంభం



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని కున్సి లో శ్రీ శ్రీ బనద ఎల్లమ్మ దేవి అమ్మవారి ఆలయ రహదారి పనులను మంగళవారం గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు ప్రారంభించారు. కున్సిలో గత 19 సంవత్సరాలుగా కొనసాగుతున్న శ్రీ బనదా యల్లమ్మ జాతర కు వేలాది మంది భక్తులు వస్తున్న క్రమంలో దేవాలయనికి వెళ్లే దారి పూర్తి గుంతల మాయమై రాకపోకలకు,అటు భక్తులు తీవ్ర ఇబ్బందులు ఉన్న దృష్ట్యా ప్రత్యేకంగా నూతన దేవాలయం నిర్మిస్తున్న క్రమంలో గ్రామ సర్పంచ్, పెద్దలు అఖిల పక్షం నాయకులు రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ వాకిటి శ్రీహరి హైదరాబాద్ లో కలిసి బి టీ రోడ్డు మంజూరు కు విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆనంతరం ఈ సంవత్సరం గ్రావెల్ తో రోడ్డు ను మారమ్మత్తు చేయుటకు నిధులు మంజూరు చేసి సంబంధిత అధికారులకు సిపారసు చేయగా మంగళవారం పనులు ప్రారంభించిన్నట్లు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కి గ్రామపెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల సురేష్, ఉపసర్పంచ్ ఉప్పరి రమేష్ , శరణప్ప ,శివ గ్రామ పెద్దలు రాంచంద్ర మాస్టర్, క్షిరాలింగప్ప మాస్టర్, శరణుగౌడ్, సిద్దప్ప మాస్టర్, నాగేందర్, సోమ శేఖర్ గౌడ్, నల్లే నర్సప్ప, ఆంజనేయులు గౌడ,జయప్ప గౌడ, పల్ దొడ్డి శరణు మహాదేవప్పల్మనే బీరప్ప, ఖాన్ దొడ్డి మల్లప్ప, రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూతుల వారిగా జాబితా విడుదల
## మున్సిపల్ కమిషనర్ శశిధర్



**సూర్య న్యూస్/ ఆత్మకూరు:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన విధంగా పోలింగ్ బూతుల వారిగా పోలింగ్ బూతుల వారీగా ఓటరు జాబితా ప్రచురించడం జరిగినదని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలోని మొత్తం వార్డులలో పోలింగ్ బూతుల వారీగా హెూటలతో కూడిన ఓటరు జాబితా ప్రదర్శనకు ఉంచినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ : తాసిల్దార్ జాకిర్ అలీ



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల రెవెన్యూ కా ర్యా ల య ౦ ౦ లో మంగళవారం తహసిల్దార్ ఎండి జాకీర్ అలీ సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సూర్య దినపత్రిక 2026 ఆంగ్ల నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ పట్టాభి, ఆ రైలు రామస్వామి,శ్రీనివాసరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్తపల్లి సుందర్ రెడ్డి , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి లబ్ధిదారులకు గ్రీటింగ్ కార్డ్స్ పంపిణీ



**గోపాలపేట సూర్య:** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వంఅందజేస్తున్న గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ పొందుతున్న లబ్ధిదారులకు సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏఈ సుధాకర్ సర్పంచి పేరి లోకా రెడ్డి గ్రీటింగ్ కార్డ్స్ పంపిణీ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేశి రామచంద్రయ్య వార్డు సభ్యులు గంధం వంశీకృష్ణ చుక్క మధుబాబు బండపల్లి కురుమూర్తి ముచ్చుమారి లక్ష్మి గంధం ప్రీతి గౌన్ కాడి లక్ష్మి తది తదితరులు పాల్గొన్నారు

# గృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం లబ్ధిదారులకు సందేశ పత్రాలు అందజేత



**కోస్గి సూర్య న్యూస్:** ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ సంబంధించిన ఉచిత విద్యుత్ పథకం లబ్ధిదారులకు కోస్గి విద్యుత్ సబ్ డివిజన్ ఏడీ సుధారాణి ప్రభుత్వం అందించిన సందేశ పత్రాలను అందించారు.మంగళవారం కోస్గి సబ్ డివిజన్ లోని కోస్గి, గుండుమాల్,మద్దూర్, కొత్తపల్లి మండల పరిధిలో ఉచిత గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు మరియు ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లబ్ధిదారులకు ఇంటింటికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన సందేశాల ప్రతులను విద్యుత్ లబ్ధిదారులకు అంధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకం మరియు ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ఫలాల లబ్ది పొందుతున్న కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వము, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క విద్యుత్ సిబ్బందిని అభినందించిడంతో ప్రతులను సిబ్బంది ఇంటింటికి చేరవేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోస్గి , గుండుమాల్, మద్దూర్, కొత్తపల్లి మండల విద్యుత్ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొంకలపల్లి భూనిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ



**రేవల్లి సూర్య న్యూస్ :** ఉమ్మడి జిల్లా సాగునీటి కోసం ఏర్పాటు చేసిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో రెండవ ప్యాకేజీ ఏదుల రిజర్వాయర్ లో ముంపునకు గురైన కొంకలపల్లి గ్రామ నిర్వాసితులకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గ్రామానికి చెందిన 35 మంది భూ నిర్వాసితులకు 250 గజాల వైశాల్యం గల ఇంటి స్థలం పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారే తప్ప ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వనపర్తి నియోజకవర్గనికి ఎలాంటి సదుపాయం అందక పోవడం దురదృష్టకరమన్నారు.గత ప్రభుత్వం కేవలం కమిషన్ల కోసం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి అందినంత దోచుకున్నారే తప్ప భూములు కోల్పోయిన ఆయా గ్రామాల ప్రజల గోడును పట్టించుకోలేదని విమర్శించారు.స్వంత గ్రామంలో ఉన్న ఇంటిని కోల్పోయి బ్రతుకుతెరువు చేస్తున్న వ్యవసాయ పొలాలను కోల్పోయి బతుకు దీనంగా ఉన్న ఆయా గ్రామాల ప్రజలు 10 సంవత్సరాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని,అందులో కొందరు మృత్యువాత పడ్డారని, అయిన అలాంటి వారిని కూడా పట్టించుకోని గత పాలకులు నేడు ప్రగల్బాలు పలకడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతన్నలకు నష్టపరిహారం, ఇండ్లు కోల్పోయిన వారికి సైతం ఇంటి స్థానం పట్టాలు అందజేసి ఆదుకుంటుందని వారు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఆ గ్రామాల ప్రజలకు అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుకా బాల్ నాగయ్య, గ్రామ నాయకులు మాండ్ల కురుమయ్య, చరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత: ఎస్.ఐ. శ్రీహరి



**మల్దకల్ సూర్య న్యూస్:** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను (సి ఈ ఐ ఆర్ ) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు మల్దకల్ ఎస్సై శ్రీహరి తెలిపారు. బాధితులు పోగొట్టుకున్న/ చోరీకి గురైన మొబైల్ ఫోన్‌ను సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్‌ఫోన్ల రికవరీలో పోలీస్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు.

# కళకు కిరీటం, మహిళలకు ప్రోత్సాహం. జూపల్లి కుటుంబం

## - 300 మంది మహిళలతో కళా కుంభమేళా.






**పెద్దకొత్తపల్లి / కొల్లాపూర్. సూర్య న్యూస్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రత్నగిరిలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అట్టహాసంగా జరిగాయి. మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు మేరకు, ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, యువ నాయకులు జూపల్లి అరుణ్ పర్యవేక్షణలో, కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కేవలం రెండు రోజుల్లోనే 110 మంది మహిళలు రిజిస్ట్రేషన్ చేసుకోగా, సహాయకులతో కలిపి సుమారు 300 మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ సృజనాత్మకతను చాటారు. రంగురంగుల ముగ్గులతో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాలు, ఐక్యత సందేశాలను ఆవిష్కరించడంతో రత్నగిరి పరిసరాలు కళా కాంతులతో నిండిపోయాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు ముగ్గులను పరిశీలించి మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీలు కులమతాలకు అతీతంగా నిర్వహించబడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముస్లిం మహిళలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని సామరస్యం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచారు. ఉదయం 10:30 నుంచి 12:30 వరకు జరిగిన పోటీల్లో మహిళలు తమ కళా ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా రూ.1,000 నగదు, షీల్డ్‌ను అందజేశారు. అలాగే ప్రధాన విజేతలకు భారీ నగదు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి గుగ్గిల వసంత (రూ.30,116), ద్వితీయ బహుమతి అన్నలదాసి శ్రీలత (రూ.20,116), తృతీయ బహుమతి బత్తుల అరుణ జ్యోతి (రూ.15,116), నాల్గవ బహుమతి బిట్ల రాణి (రూ.10,116), ఐదవ బహుమతి రంగినేని సౌమ్య (రూ.5,116) గెలుచుకున్నారు.అనంతరం జూపల్లి అరుణ్ మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే రత్నగిరి ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఇలాంటి పోటీలను నిర్వహిస్తామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల ముందుకు వస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా శైలజ, విజయ, శశికళలు వ్యవహరించగా, ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల అవసరాలే పాలనకు పునాది. సర్పంచ్ తోకల రాజేశ్వరి విష్ణువర్ధన్ యాదవ్

## - సొంత నిధులతో ప్రజల అవసరాలను తీర్చుతున్న వైనం.





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని చిన్నకొత్తపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల అవసరాలే దిశగా పనిచేస్తామని గ్రామ సర్పంచి తోకల రాజేశ్వరి విష్ణువర్ధన్ యాదవ్, ఉప సర్పంచ్ మంగళగిరి భారతమ్మ సత్యం స్పష్టంగా పేర్కొన్నారు.బుధవారం గ్రామంలో వీధిలైట్లను ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ, గెలిచిన నాటి నుంచే ప్రభుత్వ నిధులకే పరిమితం కాకుండా సొంత నిధులతో కూడా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల భద్రత, రాత్రివేళ సౌకర్యాలు, గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపడాలనే ఉద్దేశంతో వీధిలైట్ల ఏర్పాటు చేపట్టామని చెప్పారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కోరుతూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. వీధిలైట్లు వెలిగిన వేళ గ్రామం అంతా కొత్త కాంతులతో మెరిసిపోవడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ పాలకవర్గాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఎర్రన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది, మాజీ ఉప సర్పంచ్ యాటగిరి రాజమౌళి, మాజీ ఎంపీటీసీ సుజువాన్ రావు గ్రామ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం : సబ్ ఇన్స్పెక్టర్ పబ్బతి రమేష్



**నర్వ సూర్య న్యూస్:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో రాష్ట్ర రోడ్డు భద్రతా సెల్ పోలీస్, రవాణా మరియు ఆరోగ్య శాఖలు ఆధ్వర్యంలో "(ARRIVE ALIVE -- 2026) అనే రాష్ట్రవ్యాప్త రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సై పబ్బతి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం మన కుటుంబాలకు ఇచ్చే ప్రాణరక్షణ వాగ్దానం (Arrive Alive -- A Promise to Our Familie ) అనే థీమ్‌తో నిర్వహించబడుతుంది అని తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు మరియు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, కారు ముందు మరియు వెనుక సీట్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం చేయకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని తప్పు దారిలో వాహనం నడపకూడదని సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటకూడదని, హైవేలపై ఆటోలు నడపడం, అధిక లోడ్‌తో నడపడం, యూనిఫారం మరియు మీటర్ లేకుండా నడపడం నివారించాలి. ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదని అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల సమయంలో సి ఆర్ పి అధిక రక్తస్రావం నియంత్రణ వంటి ప్రథమ చికిత్సా చర్యలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చు అనేది ఈ క్యాంపెయిన్ ప్రధాన ఉద్దేశమని ఎస్సై రమేష్ తెలిపారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని నర్వ ఎస్సై పబ్బతి రమేష్ మరియు ఏఎస్ఐ ఎ.మనెం, మరియు పొలిష్ సిబ్బంది. కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు.

# మక్తల్ మున్సిపాలిటీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మక్తల్ సూర్య న్యూస్ :** అదికారులు సమన్వయంతో మున్సిపల్ ఎన్నికల పనులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.మక్తల్ మున్సిపాలిటీని మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు ఇప్పటివరకు కొనసాగిన వివిధ రకాల పనులను మున్సిపల్ కమిషనర్ను అడిగి మున్సిపల్ ఎన్నికల పనులు తేలుసుకున్నారు.త్వరలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో నిర్వాహణ పనులు ఎలాంటి అవకతవకులు జరగకుండా పగడ్బందీగా నిర్వహించేందుకు మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్. ఎంపీడీవో రమేష్ మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు ముగ్గురు అధికారులు ఎన్నికల పనులను సమర్థవంతంగా సమన్వయంతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులతో అన్నారు. బ్యాలెట్ పేపర్ తొ మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నందున బ్యాలెట్ బాక్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలని ఇటీవల సర్పంచ్ ఎన్నికలు నిర్వహించిన పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఎంపీడీవో దగ్గర పోలింగ్ బాక్సులు ఉన్నాయని వాటిని మున్సిపల్ కమిషనర్ సేకరించి పెట్టుకోవాలని. మక్తల్‌లో ఉన్న 16 వార్డుల కు సంబంధించిన ఓటర్ లిస్ట్ ను మున్సిపాలిటీలో ఉన్న ఓటర్లు పోలింగ్ స్టేషన్ ల పరిస్థితి 38 పోలింగ్ స్టేషన్స్ 4 రూట్స్ ,వార్డ్స్ 16, మొత్తం ఓటర్స్ 23,345. పోలింగ్ అధికారులు అవసరం ఉంటుంది ఒక్క పోలింగ్ లో ఎంత మంది ఓటర్స్ ఉన్నారు. బ్యాలెట్ బాక్స్‌ల అవసరం పై మున్సిపల్ కమిషనర్ ద్వారా తెలుసుకున్నారు. బ్యాలెట్ బాక్స్‌ల భద్ర పరిచే విషయంలో జాగ్రత్తలు పాటించాలని జూనియర్ కళాశాల ప్రాంగణం లోనే ఓ ప్రత్యేక గది లో భద్రపరచడం జరుగుతుందని కమిషనర్ కలెక్టర్‌కి తెలిపారు. కౌంటింగ్ కేంద్రం కూడా కళాశాలలో ఉంటుందని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పోలింగ్ సామాగ్రిని కళాశాల మైదానంలోనే పోలింగ్ అధికారులకు పంపిణి చేయడం జరుగుతోందన్నారు. నోటిఫికేషన్ పేపర్లను పోటీ చేసే అభ్యర్థులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులతో కలెక్టర్ సిక్తాపట్నాయక్ చర్చించారు. ఈ సమావేశంలో మక్తల్ మున్సిపల్ కమిషనర్, మక్తల్ తహసీల్దార్, మక్తల్ ఎంపీడీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయని మార్చొద్దు



**చారకొండ,సూర్య న్యూస్:** మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చొద్దని పాలమూరు అధ్యయన వేదిక కల్వకుర్తి కన్వీనర్ చింతపల్లి ఆశోక్ గౌడ్, ఉప సర్పంచ్ కీసరి మల్లేష్, చారకొండ యువజన విద్యార్థి సంఘం గుండె శివగౌడ్, అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండల ప్రజల అభిప్రాయామేరకు చరకొండ మండల కేంద్రంలోనే కొనసాగించాలని అన్నారు. తహసీల్దార్ కార్యాలయలని దూరంగా తరలించకుండా చారకొండలోనే ఉండాలని అన్నారు. గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ మేరకే తహసీల్దార్ కార్యాలయాన్ని తరలించాలని అన్నారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ ప్రసిడెంట్ చింతపల్లి చండీశ్వర్ గౌడ్, నాయకులు మారుపాకుల మహేష్ గౌడ్, కలగోని కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ ఫోటోల మార్పింగ్ పై సీట్ బృందాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**మద్దూరు సూర్యన్యూస్:** నారాయణపేట నియోజక వర్గం కోటకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీలో పని చేస్తున్నా వ్యక్తి గత రెండు సంవత్సరాల నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఫోటోలు మార్పు చేస్తూ అసభ్యకరము మెసేజ్లు పెడితే వాట్సాప్ లో ఫేస్బుక్లో కొన్ని గ్రూపులలో పెట్టేవాడు ఈ విషయం గమనించిన మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూళ్ల నర్సింలు మద్దూరు పోలిసులకు 3 సార్లు ఫిర్యాదు చేశారు ఎఫ్ ఐ ఆర్,కేసు నమోదు కూడ చేశారు ఇది గమనించిన రాష్ట్ర ప్రభుత్వాశీ ఉన్నత పోలీసు అధికారులకు నివేదికలు పంపించి చట్టపరమైన చర్యలు తీసుకోవలని మంగళవారం సీట్ బృందాన్ని ఏర్పాటు చేశారు, అట్టి విషయం మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాళ్ళన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిములు, నిడ్జింత విజయ్ కుమార్ జంగం బాబు, అశోక్ గౌడ్ మల్లిఖార్జున్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమాశ లైన్మెన్ లే బాధ్యత ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**మహమ్మదాబాద్ సూర్య న్యూస్ :** గృహ జ్యోతి పథకం ద్వారా ఉమ్మడి మండల వ్యాప్తంగా 80 వేల ఇండ్లలో 110 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం భరిస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం నాడు మహ్మదాబాద్ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులతో విద్యుత్ సమస్యలు తెలుపుటకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మండల వ్యాప్తంగా సుమారు 110 కోట్లు ప్రభుత్వమే భారం భరిస్తుందన్నారు.రైతులకు కరెంటు కష్టాలు లేకుండా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న లైన్మెన్లు విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మండల అధ్యక్షుడు కే.నారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం రాఘవేందర్ రెడ్డి, మమత రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, సర్పంచ్ రామ్ లాల్, ఉపసర్పంచ్ పవన్, విద్యుత్ శాఖ అధికారి, ఏఈ శ్రీ విద్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు న్యాయవాది ఈ రాములు, వివిధ గ్రామ సర్పంచులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి ప్రోస్టింగ్లనుపంపిణీ చేసిన సర్పంచ్ సంపత్



**కోయిలకొండ సూర్యా న్యూస్:** మండలంలో ఉన్న అంకీల్ల గ్రామపం చాయతీలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు సర్పంచ్ సంపత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నానని తెలియజేశారు. ప్రజల నిరంతర అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యమని సర్పంచ్ తెలియజేశారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో తప్పు చేసిన వారికి కఠినంగా శిక్షలు పడాలి

- ముద్దాయిగా త్వరగా బెయిల్ పై విడుదల కాకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అడ్డుకోవాలి
- బెయిల్ పై వచ్చిన ముద్దాయిలపై నిఘా పెడుతూ ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇవ్వాలి
- జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు జరుగకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలిఎంపీ.మల్లు రవి
- ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పై ప్రజలకు అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే మేఘారెడ్డి




**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ముద్దాయిలుగా తేలిన వారికి కఠినంగా శిక్షలు పడాలని అప్పుడే కేసులు తగ్గుతాయని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, విజిలెన్స్ కమిటి సభ్యులు పాల్గొన్న ఈ సమీక్ష సమావేశములో వనపర్తి జిల్లాలో 2017 నుండి నవంబర్ 2025 వరకు జరిగిన అన్ని రకాల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, వాటి ప్రస్తుత స్థితిగతులు,బాధితులకు నష్ట పరిహారం చెల్లింపులు, పౌర హక్కుల దినోత్సవం పై లోతైన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో రేప్ కేసులు, మర్డర్ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నవారు కేవలం రెండు, మూడు నెలల్లోనే బెయిల్ తీసుకుని బయటికి రావడం వల్ల ఎస్సీ ఎస్టీలకు భద్రత లేకుండా పోతుందని బయటికి వచ్చిన ముద్దాయిలు సమాజంలో మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల ముద్దాయిలకు సులువుగా బెయిల్ మంజూరు కాకుండా పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గట్టి కృషి చేయాలని సూచించారు.ఎస్సీ ఎస్టీలకు చెందిన భూ ఆక్రమణలు, కులం పేరుతో అవమానపర్చడం, అమ్మాయిలకు వేధింపుల విషయంలో పోలీస్ అధికారులు తక్షణమే ఎఫ్. ఐ.ఆర్ నమోదు చేయడమే కాకుండా బాధితులను ఆదుకొని నేరానికి పాల్పడే వారికి శిక్షలు పడే విధంగా చూడాలని ఆదేశించారు.2023 నుండి 2025 వరకు వనపర్తి జిల్లాలో 80 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా 74 మంది బాధితులకు మొదటి, రెండవ విడతగా రూ. 90 లక్షల 45 వేల రూపాయలు ఎఫ్.ఐఆర్ నమోదు అయిన వెంటనే మొదటి విడత పరిహారం మంజూరు చేసినట్లు తెలిపారు.రెండవ విడతగా రూ. 5.90 కోట్లు పరిహారం మంజూరు చేసినట్లు తెలిపారు.జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో ఎక్కడ అన్యాయం జరిగిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని, ముందస్తు అవగాహన కల్పించి జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కాకుండా చూసుకోవాలని సూచించారు. పౌర హక్కుల దినోత్సవం రోజున కమిటీ సభ్యులు సైతం హాజరై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సైతం పౌర హక్కుల దినోత్సవం మండలాల్లో పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌర హక్కుల దినోత్సవం రోజు సంబంధిత తహసిల్దార్, స్టేషన్ హౌజ్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ, గ్రామ అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు.

***కులాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు..*** కులాంతర వివాహాలకు ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కులాంతర వివాహాలు చేసుకునే వారికి ప్రభుత్వం తరపున 2.5 లక్షల రూపాయలు ప్రోత్సాహకం అందించడం జరుగుతోందని అదేవిధంగా ఉద్యోగాల్లో ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. అయితే ఖచ్చితంగా అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాల వయస్సు పూర్తి అయి మేజర్లు గా ఉండాలని తెలియజేశారు. అదే మైనర్లు ఉంటే మాత్రం కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు ఒప్పుకోకుంటే పోలీస్ స్టేషన్ లో లేదా జిల్లా కలెక్టరును సంప్రదించవచ్చని తెలిపారు. వనపర్తి జిల్లాలో 72 కులాంతర వివాహాలు జరుగగా (9) జంటలకు 2.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగిందని, బడ్జెట్ రాగానే మిగిలిన జంటలకు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు.వనపర్తి జిల్లాలో 2024 సంవత్సరంలో 40 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా స్థానిక శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కృషి, జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేయడం వల్ల 2025 సంవత్సరంలో 21 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులు గణనీయంగా తగ్గటం పట్ల జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.రాబోయే రోజుల్లో జిల్లాలో జీరో కేసులు నమోదు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

***ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పై ప్రజలకు అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి***

స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా చిన్న చిన్న సమస్యలు వస్తే చట్టానికి లోబడి ఎక్కడికక్కడే ఇరువర్గాల వారితో మాట్లాడి పరిష్కరించడం జరుగుతోందన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు పరిహారం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం ఎప్పటికప్పుడు ఎఫ్.ఐ.ఆర్. అయిన వెంటనే ఇవ్వడం జరుగుతుందని బడ్జెట్ రాగానే పరిహారం, కులాంతర వివాహాల జంటలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో ప్రతి మండలంలో 30వ తేదీన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం పకడ్బందుగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ ప్రకారం తహసిల్దార్, ఎస్.హెచ్.ఓ లు, గ్రామ అధికారులు ఖచ్చితంగా హాజరు అయ్యే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని, రెండు రోజులు ముందుగానే గ్రామములో దండోరా వేయిస్తామని తెలియజేశారు.ఎస్సీ కార్పొరేషన్ ఈడి. మల్లికార్జున్, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. డిఆర్డీఓ ఉమాదేవి, డి.పి.ఆర్ ఓ సీతారాం, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డి. డబ్ల్యు ఒ సుధారాణి, కమిటి సభ్యులు శంకర్ నాయక్, మాదారి భోజరాజు, డి. వెంకటేష్, వీరప్ప, విశ్వం బాబు, వెంకట్ గౌడ్, స్వచ్ఛంద సంస్థలు నుండి చిన్నమ్మ థమస్, ఖమర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు రానున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సమీపంలో చేసిన హెలిప్యాడ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఐఐఐటి (xxx) నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమి పూజా చేయనున్న స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. తదుపరి మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలను కలెక్టర్ సందర్శించి, అక్కడ నిర్వహించనున్న ముఖ్యమంత్రి పబ్లిక్ మీటింగ్, ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు .సభ నిర్వహణ, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని ఏర్పాట్లు సరిగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు ఎస్పీ ఎన్. బి. రత్నం, డి.ఎస్.పి. వెంకటేశ్వర్లు, డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ టీ.ప్రవీణ్ కుమార్, రెడ్డి, టీ.డబ్లు. ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామచందర్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహా రెడ్డి, మహబూబ్ నగర్ అర్బన్, రూరల్ తహసిల్దార్లు, తదితర సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఆరోగ్యం : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** క్రీడలతోనే మానసిక ఆరోగ్యం ఉల్లాసం ఇస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని మద్దూర్ పెద్ద వడ్డేమాన్ గ్రామల క్రీడాకారులకు క్రికెట్ కిట్ లను ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అంద చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యాన్ని దానిపెంపొందించేందుకు దోహదపడతాయన్నారు క్రీడలు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. అనంతరం మండలంలోని బండర్ పల్లి గ్రామానికి చెందిన వాకిటి రాజమణి రూ 1 లక్ష 42 వేల 800 రూపాయల చెక్కును అదేవిధంగా కోట్ల లక్ష్మయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి అప్పంపల్లి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మద్దూరు గ్రామ సర్పంచ్ దామోదర్ యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు బాలవర్ధన్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** అమరచింత మునిసిపల్ కేంద్రంలో మంగళవారం, రాష్ట్ర పశుసంవర్ధక మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి 10 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మూడో వార్డు, నాలుగో వార్డ్ ఆరో వార్డులలో శంకుస్థాపనలు చేశారు. అనంతరం పట్టణంలోని దుంపాయకుంట లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మొత్తం 14 ఎకరాల స్థలాన్ని సర్వే చేయాలని జిల్లాసర్వేర్‌కు సూచించారు. సర్వే చేసిన వివరాలు సమర్పించాలని త్వరలోనే ఏడు ఎకరాలలో ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు గురించి నక్ష వేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, కమిషనర్ నాగరాజు, ఎమ్మార్వో రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజుగౌడ్, మహేందర్ రెడ్డి అరుణ్ కుమార్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**పదర. సూర్య న్యూస్.** అమ్రాబాద్ మండల కేంద్రంలో రెండు కోట్ల యాభై ఏడు లక్షల నిధులతో ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులు త్వరగా త్వరలోనే పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు . అదేవిధంగా సీసీ రోడ్డు విస్తరణ కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. పదర. అమ్రాబాద్ మండలాలతో పాటు అచ్చంపేట నియోజకవర్గాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ సర్పంచ్ కోటయ్య. ఉప సర్పంచ్ రాజారాం గౌడ్. కాంగ్రెస్ పార్టీ అమ్రాబాద్ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్. బాలింగం గౌడ్. కుంద మల్లికార్జున్. కలుముల నాసరయ్య. ఎర్ర హరీష్. జగన్. రేనయ్య. సురేష్ గౌడ్. రాజు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

### - సొంత నిధులతో క్రికెట్ కిట్లు, క్రీడ దుస్తులు పంపిణీ

### - కల్వల్ గ్రామ సర్పంచ్ కె. చెన్నప్ప



**నర్వ సూర్య న్యూస్:** యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని గ్రామ సర్పంచ్ కె.చెన్నప్ప ఆకాంక్ష వ్యక్తం చేశారు. యువతను ప్రోత్సహించేందుకు తన సొంత నిధులతో క్రీడాకారులకు ఆయన క్రికెట్ కిట్లు, దుస్తులను పంపిణీ చేశారు. సర్పంచ్ చెన్నప్ప మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలను గ్రామ పంచాయతీ తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు. యువకులంతా ఐకమత్యంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, కల్వల్ గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్స్, గ్రామానికి చెందిన యువకులు, క్రీడాభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని గ్రామస్తులు క్రీడాకారులు హర్ష వ్యక్తం చేస్తూ, సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జీ రామ్ జీ పథకం పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది

### - ఎంపీ డీకే అరుణ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** వికసిత్ భారత్ లక్ష్యంతో దేశంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని ప్రధాని మోదీ ముందుకు వెళ్తున్నారు. వికసిత్ భారత్ కావాలంటే వికాసిత్ గ్రామం కావాలని జీ రామ్ జీ పథకం తీసుకురావడం జరిగిందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన తో పాటు వంద రోజుల నుంచి 125 రోజులకు పని పెంచడం జరిగిందని చెప్పారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యం కోసం ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. జీ రామ్ జీ పథకం ద్వారా ఖచ్చితంగా గ్రామ సభలలో అభివృద్ధి పనులను తీర్మానం చేసి ప్రణాళిక రూపొందించాలని ఈ పథకం తెలుపుతుంది. ఇప్పటికి అనేక గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు, స్కూల్ కి అదనపు తరగతులు లేవు.గతంలో వేతనాల ఎప్పుడూ వస్తాయో తెలియని పరిస్తితి ఉండేది.. ప్రస్తుతం 15 రోజుల్లో డిజిటల్ వేతనాలు చెల్లించాలన్నారు. యూపీఏ హయాంలో ఎంఎన్ఆర్ఈజిఏ కింద 2లక్షల కోట్ల పై చిలుకు ఖర్చు చేస్తే.. మోదీ ప్రభుత్వం 8 లక్షల 53వేల కోట్లు ఖర్చు చేసిందనారు. తెలంగాణకు 3వందల కోట్లు పైగా అదనపు లబ్ది జరుగుతుందని అన్నారు. గతంలో నాయకులు నిర్ణయించిన చోటరోడ్లు వేశారు. నిధుల దుర్వినియోగం జరిగేది.గతంలో అధికార పార్టీ నేతల జేబులు నింపుకోవడానికి పథకం ఉపయోగపడేది. జీ రామ్ జీ పథకాన్ని కాంగ్రెస్ తప్పుబట్టాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించారు. మహాత్మాగాంధీ ఫోటో తోనే స్వచ్ భారత్ కేంద్రం నిర్వహిస్తుంది.మహాత్మాగాంధీ చివరి మాటలు హే రామ్ పథకానికి పేరు పెడితే కాంగ్రెస్ కు కడుపు నొప్పు ఎందుకు అన్నారు.ఏ పార్టీ నుంచి ఎంపీగా గెలిసిన వారికి కేంద్రం 5 కోట్ల రూపాయలు ఎంపీ లాండ్స్ తారతమ్యభవం లేకుండా ఇస్తుంది. స్పెషల్ డెవలప్మెంట్ నిధులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు, బి ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన ఎమ్మెల్యేలకు ఇస్తున్నారు. ఆ నిధులు ఎక్కడివో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి అన్నారు.అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు ఎందుకు సీఎం ఇవ్వడం లేదు అన్నారు. జీ రామ్ జీ పథకానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఏమి తగ్గడంలేదు.. రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు అదనంగా జోడిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది అనేది కేంద్రం ఉద్దేశం అన్నారు. అవగాహన రాహిత్యంతో బీజేపీ పాలిత రాష్ట్రాలకు 90శాతం నిధులు అంటున్నారు.ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ఇవ్వాల్సిన అవసరం ఉంది కాబట్టి.. ఇస్తుంది. ప్రాంతీయ సెంటిమెంట్ తీసుకురావడం సరికాదు అన్నారు. పథకానికి మరింత మేలైన విధంగా సవరించి జీ రామ్ జీ పథకం తీసుకురావడం జరిగిందన్నారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ అనేది ఏ విధంగా, ఏ శాఖల డిపార్ట్మెంట్స్ నుంచి సమకూరిన నిధులు అనేది పారదర్శకంగా తెలియాలి. 6వందల కోట్లకు పైగా నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా మహబూబ్ నగర్ మున్సిపాలిటీకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నిధులు అని చెప్పుకోవడం పూర్తిగా తప్పు. కేంద్రం ప్రభుత్వం వాటా లేనిది ఏ పథకం లేదు అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు పద్మజారెడ్డి, మెట్టుకడి శ్రీనివాస్,కిరణ్ కుమార్ రెడ్డి, బాలరాజు, వీరబ్రాహ్మచారి, పాండురంగారెడ్డి, అంజయ్య, రమేష్,బుచ్చిరెడ్డి, జయశ్రీ, యాదగిరి, పద్మవేణి, రాజేందర్, కరుణాకర్,కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా రేషన్ బియ్యం దందా

- డీలర్లే దళారులుగా మారుతున్నారా?
- కళ్లెదుటే తరలింపు కెమెరాకు చిక్కిన బియ్యం మాఫియా
- చర్యలు తీసుకోవాలని మండిపడుతున్న మండల ప్రజలు



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం ఉప్పునుంతల మండలంలో బియ్యం పక్కదారి పడుతున్నట్లు మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు చేరాల్సిన రేషన్ బియ్యం బహిరంగంగా దందాగా మారిపోయిందని ఆరోపిస్తున్నారు.మండలంలోని డైరెక్ట్ రేషన్ షాప్ డీలర్లే లబ్ధిదారుల నుంచి కిలోకు సుమారు రూ.18 చొప్పున బియ్యంకొనుగోలు చేసి, దళారులకు రూ.25లకు విక్రయిస్తున్నారని ప్రజలు బహిరంగంగా చర్చించుకుం టున్నారు. ఇదే కాకుండా ప్రతి గ్రామంలో రేషన్ బియ్యం దందా చేసే వ్యాపారులు ఇల్లు ఇల్లు తిరుగుతూ బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ దందాకు నిదర్శనంగా సోమవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో,ఉప్పునుంతల మండల కేంద్రంలోని మర్రిపల్లి రోడ్డు ప్రధాన కూడలి వద్ద ఉన్న ఓ కిరాణం షాపు నుంచి బహిరంగంగా రేషన్ బియ్యం తరలిస్తున్న దృశ్యాలు కెమెరాకు చిక్కడం గమనార్హం. ప్రజల కళ్లెదుటే బియ్యం తరలింపులు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేదలకు ఇవ్వాల్సిన ప్రభుత్వ బియ్యం ఇలా అక్రమంగా తరలిపోవడం వెనుక బియ్యం మాఫియా, రేషన్ డీలర్లు, దళారుల కుమ్మక్కు ఉందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీస్ శాఖలు స్పందించి దందాపై ప్రత్యేక దృష్టి సారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

### - నెలబండ తండా సర్పంచ్ మనీ లింబ్య నాయక్



**బాలానగర్ సూర్య :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తయని నెలబండ తండా సర్పంచ్ మనీ లింబ్య నాయక్ అన్నారు. మండల పరిధిలోని నేలబండ తండాలో గత మూడు రోజులుగా నిర్వహించిన ఎన్ పిఎల్ సిసన్ ఫోర్ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి మంగళవారం మొదటి బహుమతితో పాటు 25 వేల రూపాయల నగదును సర్పంచ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీ లింబ్య నాయక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దారుఢ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు క్రీడాకారులను సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757